# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 24, మే 2026 | 16 పేజీలు






## యాదాద్రిలో సీఎం పర్యటన

# హైడ్రామా..!

**హెలిపాడ్ గందరగోళంతో అధికార యంత్రాంగం పరుగులు**

**కొండ కింద వేచిచూసిన అధికారులు..**

**టెంపుల్ సిటీపై దిగిన సీఎం హెలికాప్టర్**

యాదాద్రి, జిల్లా బ్యూరో ప్రభాతవార్త: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న సమన్వయ లోపం జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి పర్యటన కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినప్పటికీ, హెలిపాడ్ విషయంలో స్పష్టమైన సమాచారం అధికారులకు అందకపో వడంతో యాదాద్రిలో కొంతసేపు హైటెన్షన్ వాతావరణం నెలకొంది.



యాదగిరిగుట్టలో అట్టహాసంగా సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

**రూ.100 కోట్లతో వేద పాఠశాల, దీక్షాపాల మండపం నిర్మాణాలకు**

# శ్రీకారం..

2లో

**కంచి కామకోటి పీఠాధిపతి సమక్షంలో వైభవంగా పూజలు**

**యాదగిరిగుట్ట అంతా హై అలర్ట్.. భారీ పోలీస్ బందోబస్తు**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం యాదగిరి గుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అట్టహాసంగా నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వేద పాఠశాల, దీక్షాపాల మండపం, వాయువ్య దిశలో షెడ్లు, మెట్ల మార్గం పైకప్పు నిర్మాణం తదితర పనులకు సంబంధించి జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వైభవం, అధికారిక హంగులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

యాదాద్రి భువనగిరి బ్యూరో, యాదగిరిగుట్ట, ప్రభాతవార్త



## బీఆర్ఎస్ నాయకుడు చింతలపాటి మధు

# దారుణ హత్య

- రాజకీయ కక్షలే కారణమా.? లేక పాత కక్షతో హత్య నా.?
- స్నేహితుడు ఇంట్లో ఉన్న సమయంలో దాడి చేసిన దుండగులు.?
- గోనెసంచిలో కట్టి కల్వర్టు వద్ద మృతదేహం పడవేత
- మధు మృతదేహాన్ని గుర్తించిన భార్య మోనిక
- యర్కారం గ్రామంలో భారీ పోలీసు బందోబస్తు
- ఒంటెద్దు వెంకన్న హత్య కేసులో కీలక సాక్షిగా మధు
- నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఫాక్షన్ రాజకీయాలు
- వరుస హత్యలతో భయాందోళనలో గ్రామస్తులు

సూర్యాపేట బ్యూరో, ప్రభాత వార్త : సూర్యాపేట మండలం యర్కారం గ్రామంలో మరోసారి రాజకీయ కక్షలు భగ్గుమన్నాయి. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, యర్కారం మాజీ సర్పంచ్ మోనిక భర్త చింతలపాటి మధు (42) దారుణ హత్యకు గురికావడం జిల్లాలో సంచలనంగా మారింది. పాత ఫాక్షన్ విభేదాలు, రాజకీయ కక్షలే ఈ హత్యకు కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

2లో

# ఆదేశాలతో అధికారుల హడావుడి

**లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసేందుకు కసరత్తు**

**ఆవిర్భావం రోజున కొత్త పెన్షన్లు మంజూరు**

**లబ్ధిదారుల నిరీక్షణకు పడనున్న తెర**

**జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ గృహాలు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) చేయూత పెన్షన్లు ఎంతో ఆసరా ఇస్తున్నాయి. గ్రామాల్లో ఎక్కువ శాతం మంది వృద్ధులు, దివ్యాంగులు, వితంతువ్వులు, ఒంటరి మహిళలు తదితరులు పెన్షన్ల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రతి నెల వచ్చే పెన్షన్ వారికి ఎంతగానో తోడ్పడుతుంది. ప్రస్తుతము పెన్షన్లు పొందు తున్న వారికి ఉపశమనం కలిగినప్పటికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని దరఖాస్తులు చేసుకొని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నవారు ఎంతో మంది ఉన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు మంజూరు కాలేదు.

2లో

# యాదగిరిగుట్టలో అట్టహాసంగా
# సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

**రూ.100 కోట్లతో వేద పాఠశాల, దీక్షాపాల మండపం నిర్మాణాలకు శ్రీకారం**

**కంచి కామకోటి పీఠాధిపతి సమక్షంలో వైభవంగా పూజలు**

**యాదగిరిగుట్ట అంతా హై అలర్ట్.. భారీ పోలీస్ బందోబస్తు**

యాదాద్రి భువనగిరి బ్యూరో, యాదగిరిగుట్ట, మే 23 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అట్టహాసంగా నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వేద పాఠశాల, దీక్షాపాల మండపం, వాయువ్య దిశలో మెట్లు, మెట్ల మార్గం పైకప్పు నిర్మాణం తదితర పనులకు సంబంధించి జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వైభవం, అధికారిక హంగులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఎం రాక నేపథ్యంలో యాదగిరిగుట్ట మొత్తం ఉదయం నుంచే పోలీస్ ఆధీనంలోకి వెళ్లింది. ఉదయం 6.30 గంటల నుంచే భారీ సంఖ్యలో భద్రతా సిబ్బంది వైకుంఠ ద్వారం, పాత బస్టాండ్, తులసి కాటేజీ, కొండపైన టెంపుల్ సిటీ, కొత్త బస్టాండ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, రింగ్ రోడ్డు తదితర ప్రాంతాలను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఉదయం 7 గంటల నుంచే యాదగిరి గుట్టలో హై అలర్ట్ ప్రకటించి ప్రతి వాహనం, ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సీఎం హెలికాప్టర్ కొండపై హెలిప్యాడ్ వద్ద దిగుతారని భావించిన అధికారులు, భద్రతా సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి నేరుగా టెంపుల్ సిటీకి చేరుకోవడంతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. కొండపై ఉన్న అధికారులు హుటాహుటిన టెంపుల్ సిటీకి చేరుకుని సీఎంకు ఘన స్వాగతం పలికారు. కొద్దిసేపు హెలిప్యాడ్ వద్దనే నిరీక్షించిన సీఎం అనంతరం భూమిపూజ జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. భూమిపూజ కార్యక్రమం కోసం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. సుమారు 200 మంది కూర్చునేలా భారీ షెడ్డును నిర్మించి, వీవీఐపీలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, భక్తులు, సామాన్య ప్రజల కోసం ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, కూర్చునే సదుపాయాలు, వైద్య సహాయం తదితర ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే వేదపండితులు చతుర్వేద పారాయణాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. వేదఘోషల మధ్య సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమ ప్రాంగణానికి చేరుకోగా భక్తులు, ప్రజాప్రతినిధులు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. ఉదయం 9 గంటల 37 నిమిషాలకు కర్కాటక లగ్న పుష్కరాంశ సుముహూర్తంలో భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి,



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , అద్దూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం, సీఎంక కార్యదర్శి శ్రీనివాసరాజు,దేవదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ కమిషనర్ ఎం.హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ఉన్నతాధికారులు, సంబధిత అధికారులు పాల్గొన్నారు. భూమిపూజ కార్యక్రమానికి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీ ప్రత్యేకంగా హాజరై వేద మంత్రోచ్ఛరణల నడుమ పూజలు నిర్వహించారు. కంచి కామకోటి పీఠానికి చెందిన సుమారు 200 మంది విద్యార్థులు వేదపారాయణాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చారు. గణపతి పూజ, కలశ స్థాపన, శంకుస్థాపన, నవగ్రహ పూజలు మంగళవాయిద్యాల నడుమ గంటన్నరపాటు వైభవంగా సాగాయి. సీఎం రాకకు ముందుగానే భూమిపూజ జరిగే ప్రాంతంలో సుమారు రెండు అడుగుల లోతు వరకు తవ్వకాలు పూర్తి చేసి పూజా కార్యక్రమాలకు సిద్ధం చేశారు. అనంతరం చేపట్టనున్న నాలుగు ప్రధాన నిర్మాణాలకు సంబంధించి ప్రత్యేక శిలాఫలకాలను ఏర్పాటు చేశారు. వాటికి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీ చేతుల మీదుగా తిలకం దిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు సమాచారం. యాదగిరిగుట్టను దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయడంతో కొంతసేపు భక్తులకు ఇబ్బందులు ఎదురైనప్పటికీ, పోలీస్ శాఖ సమన్వయంతో పరిస్థితిని అదుపులో ఉంచింది. మొత్తం కార్యక్రమం ఆధ్యాత్మిక, రాజకీయ, అధికారిక హంగులతో ఘనంగా ముగిసింది.

# యాదాద్రిలో
# సీఎం పర్యటన హైడ్రామా..!

**హెలిపాడ్ గందరగోళంతో అధికార యంత్రాంగం పరుగులు**

**కొండ కింద వేచిచూసిన అధికారులు..**

**టెంపుల్ సిటీపై దిగిన సీఎం హెలికాప్టర్**

యాదాద్రి, జిల్లా బ్యూరో ప్రభాతవార్త: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న సమన్వయ లోపం జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి పర్యటన కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినప్పటికీ, హెలిపాడ్ విషయంలో స్పష్టమైన సమాచారం అధికారులకు అందకపోవడంతో యాదాద్రిలో కొంతసేపు హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ఎక్కడ దిగుతుందనే విషయంలో చివరి నిమిషంలో ఏర్పడిన గందరగోళం అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. ముందస్తు ఏర్పాట్లు భారీగా.. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం రెండు రోజుల ముందుగానే విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. కొండ కింద ఉన్న హెలిపాడ్ వద్ద భద్రతా తనిఖీలు నిర్వహించి, సీఎం కాన్వాయ్ కోసం ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణలో వందలాది మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవస్థానం అధికారులు, రెవెన్యూ, పోలీసు, ఆర్టీసీ, విద్యుత్, వైద్య శాఖల అధికారులు అప్రమత్తంగా విధుల్లో నిమగ్నమయ్యారు. సీఎం రాక సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికార పార్టీ నాయకులు కూడా కొండ కింద హెలిపాడ్ వద్దకు చేరుకుని స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం సీఎం హెలికాప్టర్ అక్కడ దిగుతుందని అందరికీ సమాచారం అందడంతో అన్ని ఏర్పాట్లు అదే కేంద్రంగా జరిగాయి.

**ఒక్కసారిగా మారిన పరిస్థితి..**

అయితే నిర్ణీత సమయానికి యాదాద్రికి చేరుకున్న సీఎం హెలికాప్టర్ కొండ కింద కాకుండా టెంపుల్ సిటీపై ఉన్న హెలిపాడ్ వైపు మళ్లింది. కొద్ది సేపటికే అక్కడ ల్యాండ్ కావడంతో అధికారులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. సీఎం హెలికాప్టర్ దిశ మారిందనే సమాచారం మొదట భద్రతా సిబ్బందికి కూడా స్పష్టంగా అందలేదని తెలిసింది. హెలికాప్టర్ పైభాగంలో దిగిందన్న విషయం తెలిసిన వెంటనే కొండ కింద ఉన్న అధికారులు పరస్పరం ఫోన్లు చేసుకుంటూ అసలు పరిస్థితిని తెలుసుకునే ప్రయత్నం చేశారు. కొంతసేపు సీఎం ఎక్కడ దిగారు..?అన్న సందిగ్ధ పరిస్థితి నెలకొంది. కొందరు అధికారులు హెలికాప్టర్ తిరిగి కిందకు వస్తుందని భావించగా, మరికొందరు పైభాగానికి వెళ్లేందుకు హుటాహుటిన ఏర్పాట్లు చేసినట్లు సమాచారం.

**హెలికాప్టర్‌లోనే సీఎం వేచి..**

టెంపుల్ సిటీ హెలిపాడ్ వద్ద సీఎంకు స్వాగతం పలికేందుకు ఎవరూ సిద్ధంగా లేకపోవడం పరిస్థితిని మరింత ఇబ్బందికరంగా మార్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన వెంట వచ్చిన మంత్రులు, ఉన్నతాధికారులు దాదాపు పది నిమిషాలకు పైగా హెలికాప్టర్‌లోనే వేచి ఉండాల్సి వచ్చినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న వెంటనే అధికారులు టెంపుల్ సిటీ వైపు పరుగులు తీశారు. కొండ కింద ఉన్న కాన్వాయ్ వాహనాలు, భద్రతా బలగాలు వేగంగా పైభాగానికి చేరుకున్నాయి. తర్వాత సీఎంకు అధికారిక స్వాగతం పలికి ఆలయ కార్యక్రమాలను ప్రారంభించారు.

**భక్తుల్లో ఆసక్తి.. అధికారుల్లో టెన్షన్..**

హెలికాప్టర్ దిగిన తరువాత కూడా సీఎం బయటకు రాకపోవడంతో టెంపుల్ సిటీ పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు, స్థానికుల్లో ఆసక్తి నెలకొంది. కొంతసేపు హెలిపాడ్ ప్రాంతంలో ఎలాంటి కదలికలు కనిపించకపోవడంతో ఏమైందనే చర్చ సాగింది. తర్వాత ఒక్కసారిగా అధికారులు, పోలీసులు పరుగులు తీస్తూ పైకి చేరుకోవడంతో అక్కడ హైటెన్షన్ వాతావరణం కనిపించింది. ఇది ఇలా ఉండగాసీఎం వంటి వీవీఐపీ పర్యటనల్లో ప్రతి క్షణం ముందస్తు ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తారు. హెలిపాడ్, రూట్ మ్యాప్, భద్రత, స్వాగత బృందం, కాన్వాయ్ కదలికలు అన్నీ కచ్చితమైన సమన్వయంతో అమలు కావాలి. అలాంటి సమయంలో హెలిపాడ్ మార్పుపై జిల్లా అధికారులకు సమయానికి సమాచారం అందకపోవడం ప్రోటోకాల్ వ్యవస్థలో లోపాలను బహిర్గతం చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**రాజకీయ వర్గాల్లో చర్చ..**

ఈ ఘటన రాజకీయ వర్గాల్లో కూడా చర్చకు దారితీసింది. ముఖ్యమంత్రి పర్యటనలోనే ఇలాంటి సమన్వయ లోపం బయటపడటం జిల్లా యంత్రాంగ ప్రతిష్టను దెబ్బతీసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత శాఖల అధికారుల మధ్య సరైన కమ్యూనికేషన్ లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**అంతర్గత సమీక్షకు అవకాశం..**

ఈ ఘటనపై ఉన్నతస్థాయిలో అంతర్గత సమీక్ష జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. భవిష్యత్తులో వీవీఐపీ పర్యటనల సందర్భంగా ఇలాంటి గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది.

# ఆదేశాలతో అధికారుల హడావుడి

**లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసేందుకు కసరత్తు**

**ఆవిర్భావం రోజున కొత్త పెన్షన్లు మంజూరు**

**లబ్ధిదారుల నిరీక్షణకు పడనున్న తెర**

**జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ గృహాలు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) చేయూత పెన్షన్లు ఎంతో ఆసరా ఇస్తున్నాయి. గ్రామాల్లో ఎక్కువ శాతం మంది వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులు పెన్షన్ల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రతి నెల వచ్చే పెన్షన్ వారికి ఎంతగానో తోడ్పడుతుంది. ప్రస్తుతము పెన్షన్లు పొందుతున్న వారికి ఉపశమనం కలిగినప్పటికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని దరఖాస్తులు చేసుకొని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నవారు ఎంతో మంది ఉన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు మంజూరు కాలేదు. దరఖాస్తులకే పరిమితమైంది. కొంతకాలంగా దరఖాస్తుదారులు సంబంధిత అధికారులను పెన్షన్ల మంజూరు విషయమై అడుగుతున్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వము నుండి ఆదేశాలు వస్తేనే పెన్షన్లు మంజూరు అవుతాయని అధికారులు సమాధానం చెబుతూ కాలం వెళ్లబుచ్చారు. ఎట్టకేలకు నాలుగు సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రెండు లక్షల మందికి పెన్షన్లు ఇస్తామని ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న రాష్ట్రంలో కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి. కొత్త పెన్షన్లకు దరఖాస్తులు వేల సంఖ్యలో వచ్చాయి.

అందరికీ ఒకేసారి పెన్షన్లు ఇవ్వడం సాధ్యపడదు. కొందరికి మాత్రమే పెన్షన్లు అందుతాయి. ఈ క్రమంలో దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రభుత్వం ఆదేశించడంతో అధికారుల్లో హడావుడి ప్రారంభమైంది. రెండవ దశ ఇందిరమ్మ గృహాలతో పాటు రెండు లక్షల పెన్షన్లు అందజేయనున్నారు. వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో కొత్త పెన్షన్లు పొందే వారి జాబితాల తయారీకి అధికారులు కసరత్తు చేస్తున్నారు. దరఖాస్తులు చూస్తే ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పెన్షన్లు వస్తాయా అనేది సందేహమే. 2022 ఆగస్టులో గత ప్రభుత్వము కొత్తగా పెన్షన్లు మంజూరు చేసింది. ఆ తర్వాత కొత్త పెన్షన్లు ఇవ్వలేదు. దరఖాస్తులు మాత్రం స్వీకరిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొత్త పెన్షన్లకు సుమారు 50 వేల వరకు దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. సూర్యాపేట జిల్లాలో 15 నుంచి 20వేల వరకు దరఖాస్తులు వచ్చాయి. వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతు, ఒంటరి మహిళ, చేనేత, కల్లుగీత, ఎయిడ్స్, ఫైలేరియా, డయాలసిస్ సంబంధించిన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకొని కొత్త పెన్షన్లకు ఎదురుచూస్తున్నారు.

ప్రస్తుతము సూర్యాపేట జిల్లాలో 1,45,732 మంది లబ్ధిదారులు పెన్షన్లు పొందుతున్నారు. అత్యధికంగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు పొందుతున్నారు. కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తే సంఖ్య మరింత పెరగనుంది. ఏ పద్ధతిలో పెన్షన్లు మంజూరు చేయాలి అనే విషయమై స్పష్టత రావాల్సి ఉంది. ముందుగా దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఆ తర్వాత మిగిలిన వారికి పెన్షన్లు మంజూరు చేసే అవకాశం ఉంది. దరఖాస్తుదారులందరికీ పెన్షన్లు వస్తాయి అనేది ప్రశ్నార్థకమే. ఇది ఇలా ఉండగా రెండో విడత ఇందిరమ్మ గృహాల పంపిణీకి జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. మొదట విడతలో పంపిణీ కార్యక్రమం పూర్తి కాగా ఇంకా గృహాల నిర్మాణం కొనసాగుతూనే ఉంది.

ఇక రెండో విడత ఇందిరమ్మ గృహాలకు శ్రీకారం చుడుతున్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 గృహాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దరఖాస్తులను కూడా స్వీకరించింది. గ్రామాల్లో విచారణ చేసి దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేశారు. అర్హులను గుర్తించారు. దశలవారీగా గృహాలను మంజూరు చేస్తున్నారు. ఒక్కొక్క గృహ నిర్మాణానికి ప్రభుత్వము 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న సంగతి తెలిసిందే. గృహాల మంజూరు నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం పేర్కొంది. గ్రామాల్లో అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఉన్నత లక్ష్యంతో పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు అవుతాయని ఆశిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 4 నియోజకవర్గాలు, నల్లగొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల్లో ఎంతోమంది దరఖాస్తులు గృహాల మంజూరుకు దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం కూడా దశలవారీగా గృహాలను మంజూరు చేస్తూ యుద్ధప్రాతిపదికపై నిర్మాణాలను పూర్తిచేసి ప్రారంభోత్సవాలను చేస్తుంది. దీంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

# బ్యాంకు వద్ద చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠా అరెస్ట్

**2.20 లక్షల నగదు, ద్విచక్ర వాహనము, సెల్ ఫోన్ స్వాదీనం**

**మైనర్ తో సహా ఇద్దరు నిందితులు అరెస్ట్**

**ఒకరు పరారీలో డిఎస్పీ కె శివరాం రెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి ప్రభాతవార్త,మే 23 ,** బ్యాంకుల్లో నగదు డ్రా చేసుకుని తిరిగి వెళ్ళే టప్పుడు బ్యాంకుల వద్ద మాటు వేసి చాక చక్యంగా ఖాతాదారుల నగదు చోరీ చేస్తున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు . వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో నల్లగొండ డిఎస్పీ కె శివరాం రెడ్డి కేసు వివరాలు వెల్లడించారు . నల్గొండ వన్ టౌన్ పట్టణ పరిది లోని క్లాక్ టవర్ సమీపములో ని యూనియన్ బ్యాంక్ లో తిప్పర్తి గ్రామానికి చెందిన గాదె లింగయ్య అనే రైతు తన వరిధాన్యం అమ్మిన తరువాత వచ్చిన డబ్బులు తన ఖాతాలో జమఅయ్యాయి.ఈ నెల19న బ్యాంకు నుండి రూ.1,50,000 లు నగదు డ్రా చేసుకొని కవర్లో పెట్టుకొని తన మోటార్ సైకల్ ట్యాంక్ కవర్లో పెట్టి తన గ్రామానికి వెళ్లడానికి తన ద్విచక్రవాహనము తీస్తుండగా అప్పటికే బ్యాంకు వద్ద మాటు వేసి బ్యాంకులో నగదు డ్రా చేస్తుండగా గమనించిన గ్యాంగ్ సభ్యులు తమ మోటార్ సైకల్ ను అడ్డంపెట్టి దృష్టి మరల్చి టాంక్ కవర్ లో పెట్టిన నగదును ఎత్తుకొని పారిపోయారు. ట్యాంకు కవర్ లోని డబ్బులు చోరీకి గురయ్యాయని గుర్తించిన లింగయ్య వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు తో కేసు నమోదు చేసి సిసి కెమెరాల లో నిక్షిప్తమైన ఫోటోలు, బైక్ నెంబర్ ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 21 న నకిరేకల్ పట్టణము లో ని ఎస్ బిఐ బ్యాంకులో ఒక రైతు దగ్గర రూ. 1,40,000 లను దృష్టి మరల్చి దొంగతనము చేసి పారిపోయారు. ఆ ఘటనపై బాదితుడి ఫిర్యాదు తో కేసు నమోదు చేసిన పోలీసులు వరుస డైవర్షన్ చోరీలకు పాల్పడు తున్న ముఠా ఈ ప్రాంతంలో నే సంచరిస్తు న్నారని నిర్దారణకు వచ్చారు. దీంతో డిఎస్పీ కె శివరాం రెడ్డి డివిజన్ పరిధిలోని అన్నీ పోలీసు స్టేషన్ ల కు సమా చారమిచ్చి వాహన తనిఖీలు చేపట్టారు. సిఐ రాజ శేఖర్ రెడ్డి, ఎస్ ఐ సైదులు, సైదాబాబులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అదే సమయంలో హెచ్ ఎఫ్ డీలక్స్ బైక్ వస్తున్న వారిని ఆపే ప్రయత్న చేయగా వారు పారిపోబోయారు. వారిని వెంబడించి పట్టుకుని విచారణ చేయగా మహారాష్ట్ర స్టేట్, బీజాపూర్ నాకా కు చెందిన కేశవ తేజ దొక్వల, రాహుల్ (ప్రస్తుతం పరారీలో) , మరో మైనర్ లు కలిసి బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేసుకుని వెళ్ళే వారి దగ్గరకు వెళ్ళి మాయ మాటలతో బురిడి కొట్టించి వారి చూపు మరల్చి డబ్బులు చోరీ చేస్తు న్నట్లు తెలంగాణాలోని మక్తల్, మరికల్, వన్ టౌన్ నల్గొండ, ఖమ్మంత్రీ టౌన్, నకిరేకల్ పోలీసు స్టేషన్ ల పరిది లో పలు చోరీలకు పాల్పడినట్లు నేరం అంగీ కరించారని డిఎస్పీ తెలిపారు . వారి వద్దనుంచి రూ. 2,20,000 నగదు, ఎచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకల్ , సెల్ ఫోన్, బ్యాంక్ పాస్ బుక్ లు దృష్టి మరల్చుడానికి వాడే సామాగ్రి లను స్వాదీనము చేసుకొన్నట్లు డిఎస్పీ కె శివరాంరెడ్డి చెప్పారు. డబ్బులు డ్రా చేసిన తరువాత గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకల్ ను అడ్డం పెట్టడము, కింద నోట్లు పడవేయడం, బైక్ ఇంజన్ ఆయిల్ కారుతుందని చెప్పడం, బట్టలపై మురికి, దురద వచ్చే పౌడర్ చల్లడం వంటి ట్రిక్స్ ఉపయోగించి దృష్టి మళ్ళిస్తారని వీరి పట్ల అప్రమతముగా ఉండాలని చెప్పారు. బ్యాంకు ఆవరణలో అనుమాన స్పదంగా వ్యక్తులు కనిపిస్తే సహాయం కోసం డయల్ 100 కు సమాచారం అందించా లన్నారు . బ్యాంకు చోరీ కేసులను ఛేదించటంలో ప్రతిభ కనబరిచిన , సి ఐ రాజ శేఖర్ రెడ్డి, ఎస్ ఐ సైదులు, సైదాబాబు సిబ్బంది రబ్బాని, రాజు, శంకర్, అజ్మత్, అంజయ్య, కిరణ్ ఆంజ నేయులు లను జిల్లా ఎస్పి అభినందించినట్లు డిఎస్పీ తెలిపారు .




## కొత్తగూడెం శివారులో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**తుంగతుర్తి. మే 23. ప్రభాతవార్త**

తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ శివారులో శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది. గ్రామస్థుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, మారోజు వీరన్న విగ్రహం క్రింద ఉన్న షెడ్‌లో సుమారు 45 ఏళ్ల వ్యక్తి మృతిచెందిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. మృతుడి వివరాలపై చుట్టుపక్కల విచారణ చేపట్టినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. మృతుడి వద్ద గుర్తింపు ఆధారాలు కూడా ఏవీ లభించలేదని ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. అనంతరం మృతదేహాన్ని తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీ గదిలో భద్రపరిచారు. మృతుడు ఆకుపచ్చతెలుపు రంగుల టీషర్ట్, బ్లూ గీతలు ఉన్న లుంగీ ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు 8712686036 నెంబర్ కు సమాచారం తెలపగలరని ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.

## కోమటిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఉప సర్పంచ్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 23** రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా నార్కెట్పల్లి గ్రామ ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి శనివారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలు, పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మండల నాయకులు,స్థానిక నాయకులు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుడు చింతలపాటి మధు దారుణ హత్య








**సూర్యాపేట బ్యూరో, ప్రభాత వార్త**

**:** సూర్యాపేట మండలం యర్కారం గ్రామంలో మరోసారి రాజకీయ కక్షలు భగ్గుమన్నాయి. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, యర్కారం మాజీ సర్పంచ్ మోనిక భర్త చింతలపాటి మధు (42) దారుణ హత్యకు గురికావడం జిల్లాలో సంచలనంగా మారింది. పాత ఫాక్షన్ విభేదాలు, రాజకీయ కక్షలే ఈ హత్యకు కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. శుక్రవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో మధు సూర్యాపేటలోని తన నివాసం నుంచి పని నిమిత్తం బయటకు వెళ్లాడు. అనంతరం అతను ఫోన్ ఎత్తకపోవడంతో భార్య మోనిక పలుమార్లు సంప్రదించే ప్రయత్నం చేసింది. ఫోన్ అందుబాటులో లేకపోవడంతో ఆమె రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించగా, ఘటన పట్టణ పరిధికి సంబంధించినదిగా భావించిన పోలీసులు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.మోనిక టౌన్ పోలీసులను ఆశ్రయించడంతో వారు వెంటనే రంగంలోకి దిగి ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా మధు శుక్రవారం సాయంత్రం వరకు పార్టీ కార్యాలయం వద్ద ఉన్నట్లు సమాచారం. అనంతరం సాయంత్రం సుమారు 06:00 గంటల సమయంలో అతని స్నేహితుడు చింతా సైదులు ఫోన్ చేసి తాళ్లగడ్డలో తాటిపాముల జానయ్య ఇంటికి రావాలని, కలిసి మద్యం సేవిద్దామని పిలిచినట్లు తెలిసింది.దీంతో మధు అక్కడికి వెళ్లగా, ఇద్దరూ కలిసి మద్యం సేవించినట్లు సమాచారం. కొద్దిసేపటి తర్వాత అక్కడికి చేరుకున్న ప్రత్యర్థులు పదునైన ఆయుధాలతో మధుపై కిరాతకంగా దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.హత్య అనంతరం మృతదేహాన్ని గోనె సంచిలో కట్టి సూర్యాపేట జనగాం రోడ్డులో యర్కారం గ్రామ శివారులోని కల్వర్ట్ వద్ద పడేసినట్లు గుర్తించారు. శనివారం అర్ధరాత్రి తర్వాత పోలీసులు గాలింపు చర్యల్లో భాగంగా కల్వర్ట్ సమీపంలో గోనె సంచిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించారు. శనివారం రాత్రి సుమారు రెండు గంటల సమయంలో పోలీసులు మధు భార్య మోనికకు సమాచారం అందించి సంఘటనా స్థలానికి తీసుకెళ్లారు. అక్కడ మృతదేహాన్ని చూసిన మోనిక అది తన భర్త మధుదేనని గుర్తించింది. అనంతరం పోలీసులు మృతదేహాన్ని సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం మార్చురీలో భద్రపరిచారు. మార్చరిలో ఉన్న మధు మృతదేహాన్ని జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ, మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సందర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మృతుడు మధు గతంలో చనిపోయిన ఒంటెద్దు వెంకన్న హత్య కేసులో ప్రధాన ఐ విట్నెస్ గా ఉన్నాడు.

### మధు హత్య కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం

**: మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.**

సూర్యాపేట మండలం ఎర్కారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చింతలపాటి మధు హత్య ఘటనపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మధు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మధు హత్య పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని, ఈ ఘటనలో పోలీసుల పాత్రపై కూడా అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లలో పోలీసులు పనిచేస్తున్నారని విమర్శించారు. మధును నమ్మించి తీసుకెళ్లి కిరాతకంగా హత్య చేశారని, నిజమైన నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మధు కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని, ఆయన ఇద్దరు కుమార్తెల చదువులు, కుటుంబ పోషణ బాధ్యతను పార్టీ తీసుకుంటుందని జగదీష్ రెడ్డి ప్రకటించారు.

### చింతలపాటి మధు హత్య కేసును సీరియస్‌గా తీసుకున్నాం

**: జిల్లా ఎస్పీ నరసింహ.**

సూర్యాపేట మండలం ఎర్కారం గ్రామానికి చెందిన చింతలపాటి మధు మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రిలో జిల్లా ఎస్పీ కె. నరసింహ సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, మధు కనిపించడం లేదని ఆయన భార్య మోనిక టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వెంటనే కేసు నమోదు చేసి డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టామని తెలిపారు.యల్కారం స్టేజి సమీపంలోని కల్వర్టు కింద గోనెసంచిలో మృతదేహాన్ని గుర్తించి, కుటుంబ సభ్యులతో ధృవీకరించిన అనంతరం హత్య కేసుగా నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కేసును అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఇప్పటికే ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు.మధును పరిచయస్తులే పిలిచి హత్య చేసి ఉండొచ్చుని, పాత కక్షల కోణంలో దర్యాప్తు జరుగుతోందన్నారు. 2020లో జరిగిన హత్య కేసులో మధు ప్రధాన సాక్షిగా ఉన్న విషయాన్ని కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కేసులో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న వారెవరినీ వదిలిపెట్టబోమని, నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. త్నీ:యర్కారం గ్రామం ఫాక్షన్ రాజకీయాలకు కేరాఫ్‌గా పేరుగాంచడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గ్రామంలో పికెట్ ఏర్పాటు చేసి భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.మృతుడు చింతలపాటి మధు గతంలో మాజీ సర్పంచ్ మిద్దె రవీందర్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న నేపథ్యంలో, ఆ పాత కక్షల కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం రవీందర్ కుమారుడు మిద్దె జీవన్ తన తండ్రి హత్యకు ప్రతీకారంగా ఈ హత్యకు పాల్పడి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యర్కారం గ్రామంలో గత నాలుగు దశాబ్దాలుగా రాజకీయ హత్యల పరంపర కొనసాగుతోంది. 1985లో టీడీపీ నాయకుడు యలగందుల సిద్ధయ్య హత్యతో ప్రారంభమైన విభేదాలు, అనంతరం కాంగ్రెస్ నేత పల్లె ఈదయ్య, 1996లో సిద్ధయ్య కుమారుడు అజయ్ హత్యలతో మరింత ముదిరాయి.అజయ్ హత్య అనంతరం అప్పటి సర్పంచ్ మిద్దె రవీందర్‌పై హత్యాయత్నం జరిగింది. ఆ ఘటనకు చింతలపాటి చిన్న రమేష్ కారణమని భావించి 1999లో రమేష్‌ను హత్య చేశారు. అనంతరం కొంతకాలం ప్రశాంతంగా ఉన్న గ్రామం 2007లో మిద్దె రవీందర్ హత్యతో మళ్లీ భగ్గుమంది.ఆ తర్వాత పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ 2020లో మాజీ సర్పంచ్ ఒంటెద్దు వెంకన్న హత్య, 2024లో వద్దే ఎల్లయ్య హత్యలతో గ్రామంలో మళ్లీ ఉద్రిక్తతలు పెరిగాయి. దీంతో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు రెండు సంవత్సరాల పాటు పీకేటింగ్ నిర్వహించారు. తాజాగా చింతలపాటి మధు హత్యతో యర్కారం గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. వరుస రాజకీయ హత్యలతో గ్రామం పేరు చెబితేనే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ కక్షల కారణంగా కొన్ని కుటుంబాలు గ్రామాన్ని విడిచి వెళ్లిపోయిన పరిస్థితులు ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు గ్రామంపై ప్రత్యేక నిఘా ఉంచి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు తనిఖీలు..

.. కోదాడ, మే 23, ప్రభాతవార్త:



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం నార్కోటిక్ డాగ్ "రోలెక్స్" సహాయంతో పోలీసు సిబ్బంది పట్టణంలో రంగా థియేటర్ చౌరస్తా, ఖమ్మం క్రాస్ రోడ్స్, బస్టాండ్ ప్రాంతాలలో పాన్ షాప్స్, టీ కొట్లు, కూరగాయల దుకాణాలు, మార్కెట్, మందుల షాపులు, రద్దీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు పట్టణ సీఐ శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల అమ్మకం, కొనుగోలు, రవాణా, వినియోగం జరగకుండా నిరోధించేందుకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పాన్ షాపులు, కిరాణా దుకాణాల యజమానులు మైనర్ పిల్లలకు ఎలాంటి టొబాకో ఉత్పత్తులు, గుట్కా, సిగరెట్లు విక్రయించరాదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని కూడా నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనమన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని, ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## మహిళా వారోత్సవాలు

నడిగూడెం, మే 23, ప్రభాతవార్త:

ఈనెల 25 నుంచి 31 వరకు మహిళా సాధికారత, సామాజిక భద్రత, విద్యా పురోగతి, మహిళల జీవనోపాధి బలోపేతం ప్రధాన లక్ష్యాలుగా మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. ఈనెల 25న మహిళ సంఘ భవనాల ప్రారంభోత్సవం, మహిళా సంఘ భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తారు. అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభిస్తారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ జిల్లా స్థాయిలో రుణమేళాలు నిర్వహిస్తారు. ఈనెల 26న స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్టీసీ బస్సులను ఫ్లాగ్ ఆఫ్ చేయనున్నారు. బాల్య వివాహం, బ్రతుకు ఆగం పేరుతో బాల్య వివాహాల ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారు. సామాజిక చైతన్య, సోషల్ మొబిలైజేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈనెల 27న జిల్లా కేంద్రాల్లో మహిళా భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు పి ఓ ఎస్ హెచ్ చట్టంపై అవగాహన సదస్సులు లోకల్ కమిటీలు ఇంటర్నల్ కమిటీలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. 29న మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తారు. మానవ అక్రమ రవాణా నిరోధక విధానాన్ని ఆవిష్కరిస్తారు. జిల్లాస్థాయిలో మహిళా సంఘాల జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమాలు, మండల సమాఖ్యలో ప్రత్యేక సాధారణ సమావేశాలు నిర్వహిస్తారు. 30న అమ్మ మాట అంగన్వాడీ బాట నిర్వహిస్తారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యూనిఫాం పంపిణీ మహిళల్లో అక్షరాస్యత పెంపొందించేందుకు ఉద్దేశించిన అమ్మకు అక్షరమాల కార్యక్రమ విజయోత్సవాలు నిర్వహిస్తారు. మహిళా వారోత్సవాలను మహిళల్లో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపేలా మహిళా సాధికారతకు కొత్త దిశా నిర్దేశం చేసేలా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## అనాధాశ్రమంలో చిన్నారి పుట్టినరోజు వేడుకలు



మునగాల,మే23, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన రేగూరి యాదగిరి ధనలక్ష్మి దంపతుల మనవరాలు శృతిక పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్న ప్రసాద వితరణ చేశారు . అనంతరం కేక్ కట్ చేసి పండ్లు స్వీట్స్ అందజేశారు. అలాగే వేసవి తాపానికి. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ప్రత్యేకంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో నరసింహాపురం సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాలు పంపిణీ



చిలుకూరు మే 23, ప్రభాతవార్త :

ప్రత్యేక అవసరాల గల పిల్లలకు అలీమ్ కో సం స్థవారి ఆధ్వర్యంలో చిలుకూరు మండల సమగ్ర శిక్ష ఉపాధ్యాయ బృందం వారి సహకారంతో గత ఆరు నెలల క్రితం నిర్వహించిన క్యాంపులో చిలుకూరు మండలం నుండి 15 మంది శారీరక వికలాంగత్వం కలిగినటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల కోసం గుర్తించడం జరిగింది, ఇందులో భాగంగా అలిన్ కో సంస్థ పంపినటువంటి ఆరుగురికి వీల్ చైర్లు, మూడు రోలేటర్లు, మూడు హియరింగ్ ఏఅడులు, మూడు మసీద్ హిట్లను మండల విద్యాధికారి వృద్ధుల వీరారెడ్డి, సర్పంచ్ కో లు పుల్లమ్మ నాగయ్య చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, రామారావు, ఐ ఆర్ పి సుమలత, పద్మ, ఎంఆర్సి సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాలిసెట్ లో 17వ ర్యాంకు సాధించిన కౌశిక్

చిలుకూరు మే 23, ప్రభాతవార్త



: మండల కేంద్రానికి చెందిన కౌశిక్ సాయి శనివారం వెలువడిన పాలిసెట్ ఫలితాలలో 120 మార్కులకు గాను 119 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు, పదవ తరగతిలో 594 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు, భవిష్యత్తులో కౌశిక్ సాయి మరిన్ని విజయాలు సాధించాలని ఎంఈఓ గుజ్జుల నర్సిరెడ్డి, సర్పంచ్ పుల్లమ్మ నాగయ్య లు ఆకాంక్షించారు, ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు కౌశిక్ సాయిని అభినందించారు,

## రైతులు వరి పంట కొయ్య కాలును కాల్చవద్దు :ఏవో బి రాజు



మునగాల , మే 23, ప్రభాతవార్త

:రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని ఏవో బి రాజు అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామములో వరి కొయ్య కాలును కాల్చిన రైతు పొలంలో వరి కొయ్య కాలును కాల్చడం వలన జరిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించారు. వరి కొయ్యలు కాల్చడం తో నేలలో ఉండే మిత్ర సూక్ష్మ జీవులు చనిపోతాయి అన్నారు. నేలలో ఉన్న ఆర్గానిక్ కార్బన్ శాతం తగ్గిపోయి, భూమి సారవంతం దెబ్బతింటుందన్నారు. భూమి లో నిక్షిప్తమై నవిలువైన పోషకాలు తగ్గిపోతాయని వాయి కాలుష్యం పెరిగిపోతుందన్నారు. పంటకు మేలు చేసే మిత్ర పురుగులు చనిపోయి వేసవి లో వడగాలకు మంటలు వేగంగా అంటుకొని ప్రమాదాలకు కారణం అవుతాయన్నారు. పొగ వలన రహదారులలో ఆక్సిడెంట్ లు, పొగ వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని, మంటలు అదుపు తప్పితే పక్క పొలాలకే కాకుండా, విద్యుత్ తీగలు, చెట్లు, గడ్డివాములు, ఇల్లు, విలువైన సంపద కాలిపోయే ప్రమాదం ఉందని,వాతావరణంలో ఉష్ణోగతలు పెరిగే అవకాశం ఉందన్నారు.వరికొయ్య లను నేలలో రోటవేటర్, శ్రెడ్డర్ లాంటి పరికరాలను ఉపయోగించి కలిపి దున్నితే సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు. వేస్ట్ డీకంపోజర్ ని వాడి త్వరగా భూమిలో కుళ్లింప చేసినట్లయితే భూమికి కావాల్సిన సేంద్రియ పదార్థంతో పాటు అనేక రకాల పోషకాలు భూమికి, పంటకు అందుబాటులోకి వస్తాయి అని రైతుల కు సూచించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ అమరబోయిన మట్టయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి మహిత, గ్రామపంచాయతీ సెక్రటరీ వీరారెడ్డి, రైతులు రాధాకృష్ణ, కృష్ణయ్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం అందజేత



నడిగూడెం, మే 23, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన ఆర్ఎంపి కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుడి కుటుంబ సభ్యులకు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. నడిగూడెం భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షురాలు గునుగుంట్ల మహాలక్ష్మి రూ. 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ



నడిగూడెం, మే 23, ప్రభాతవార్త:

మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో శనివారం ఉపాధి పనులను సర్పంచ్ సరోజినీ, ఉప సర్పంచ్ నలమాద వీరబాబు పరిశీలించారు. గ్రామంలో పనులు ముమ్మరంగ సాగుతున్నాయి. ఎండ తీవ్రత, వడగాల్పుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం11 గంటల వరకు పనులు పూర్తి చేసుకోవాలన్నారు. మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు. ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ ప్రవళిక, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తన రకాల ఎంపికపై అవగాహన



నడిగూడెం, మే 23, ప్రభాతవార్త:

మండలంలోని రత్నవరం గ్రామంలో శనివారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఏ. రాములమ్మ రైతులకు అవగాహన కల్పించారు. వానాకాలం సీజన్లో విత్తన రకాల ఎంపికలో తీసుకోవలసిన జాగ్రత్తలు, రసాయన ఎరువులు అధికంగా వాడితే నేల సారం తగ్గిపోతుందని అన్నారు. దీనివల్ల కలిగే అనర్థాలపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన పిచికారిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నూతన వరి వంగడాలు, సేంద్రీయ వ్యవసాయం, పంట మార్పిడి పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి మైసూర్, ఏ ఈ ఓ లు ఉపేందర్, రేణుక, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్ పాల్గొన్నారు.

# నీటి సంరక్షణే ధ్యేయం

పీడీ శేఖర్ రెడ్డి.భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

.తిరుమలగిరి సాగర్ మే 23,ప్రభాతవార్త

: జల సంచాయ్ జన్ భాగీదారి జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎల్లాపురం గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సు ను నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి ఎంపీడీవో బిక్షంరాజు పాల్గొన్నారు వీరితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామాభివృద్ధి, పారిశుధ్యం మరియు నీటి సంరక్షణే ధ్యేయంగా గ్రామ సర్పంచ్ రావుల రాజు పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజల సమక్షంలో ఈ సదస్సు విజయవంతంగా నిర్వహించారు ఈ సదస్సుని ఉద్యేశించి వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడంతో పాటు, గ్రామాభివృద్ధి పనుల్లో కూలీల భాగస్వామ్యంపై అధికారుల దిశా నిర్దేశంచేశారు ఇంకుడు గుంతల నిర్మాణం వర్షపు నీటిని



వృధా పోనివ్వకుండా, భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని అన్నారు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంచేపట్టాలి అన్నారు గ్రామ ఆరోగ్య రక్షణ మరియు పారిశుధ్యంలో భాగంగా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డు నిర్మించుకొని, వాటిని వినియోగించాలి అని ఘనవ్యర్థాలు నిర్వహణ పై ఎల్లాపురం,రంగుండ్ల తిరుమలగిరి, అల్వాల గ్రామాలలో సదస్సు నిర్వహించి అందరూ ఆదర్శంగా నిలవలనీ అన్నారు




## ప్రభుత్వ పాఠశాలలో కుమారుడిని చేర్పించి ఆదర్శంగా నిలిచిన ఉపసర్పంచ్



జాజిరెడ్డిగూడెం, మే 23(ప్రభాతవార్త):

అర్వపల్లి గ్రామ ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్ తన కుమారుడు రితీష్‌ను అర్వపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతిలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. ఇప్పటివరకు మేరీ మదర్ పాఠశాల, ఫణిగిరిలో ఆరో తరగతి చదువుతున్న రితీష్‌ను ప్రభుత్వ పాఠశాలలో అద్భుతమైన ఎస్ఎస్‌సీ ఫలితాలు, పీఎం శ్రీ పథకం కింద కల్పించిన సౌకర్యాలు, ప్రతిభావంతమైన ఉపాధ్యాయుల బోధనను గుర్తించి స్వచ్ఛందంగా జాయిన్ చేశారు. మండలంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యా ప్రమాణాలను పెంచుకుంటూ ముందుకు సాగుతోందని పలువురు అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు క్రీడలు, క్యాంపెయిన్స్, సమ్మర్ క్యాంప్‌లు నిర్వహిస్తూ విద్యార్థులను ఉత్తేజపరుస్తున్న ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్ కృషిని అభినందించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్ ఇతర తల్లిదండ్రులకు స్ఫూర్తిగా నిలిచారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న అవకాశాలను వినియోగించుకుని పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మేకల సునీతరాంబాబు తదితరులు పాల్గొన్నారు

# చైన్ స్నాచింగ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హాలియా పెద్దవూర మే 23 ప్రభాత వార్త

చైన్ స్నాచింగ్ విషయంలో మండలంలోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పెద్దవూర ఎస్ ఐ గోపాలరావు అన్నారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు ఉన్నట్లయితే సమాచారం ఇవ్వాలలని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు పెట్టినట్లయితే నేరాలని అరికట్ట వచ్చాను అన్నారు. అదేవిధంగా వరి కొయ్యలకు ఎవరూ నిప్పు పెట్టవద్దని, అలాంటి చర్యల వల్ల అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు. వరి కోతలు పూర్తయిన తర్వాత పొలాల్లో మిగిలిన కొయ్యలు, వ్యర్థాలను కొందరు రైతులు తగలబెడుతున్నారని, దీనివల్ల పక్క పొలాలకు మంటలు అంటుకుని పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. రైతులు బాధ్యతగా వ్యవహరించి కొయ్యలను కాల్చ కుండా ప్రత్యామ్నాయ పద్ధ తులు పాటించాలని, నిబ ంధనలు అతిక్రమిస్తే చర్యలు తీస ుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు



## స్పృహ తప్పి పడిపోయిన వృద్ధుడు మృతి

చౌటుప్పల్, మే 23 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామ శివారులో శనివారం మధ్యాహ్నం ఓ వృద్ధుడు బైక్‌పై వెళ్తూ అకస్మాత్తుగా స్పృహతప్పి పడిపోయి మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మందోల్లగూడెం గ్రామానికి చెందిన దేవరకొండ శంకరయ్య (65) వృత్తిరీత్యా కార్పెంటర్. కార్పెంటర్ పని నిమిత్తం ఆయన తన బైక్ (టీఎస్ 30 కె 8907) పై చౌటుప్పల్ పట్టణానికి వచ్చాడు. పని ముగించుకుని తిరిగి మందోల్లగూడెం వెళ్తుండగా మార్గమధ్యంలోని లింగారెడ్డిగూడెం గ్రామ పరిధిలోని మార్గమైసమ్మ గుడి ఆర్చ్ సమీపానికి చేరుకున్నారు. మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో బైక్ నడుపుతున్న శంకరయ్యకు ఒక్కసారిగా కళ్ళు తిరుగుతున్నట్లు అనిపించింది. దాంతో వెనుక కూర్చున్న తన మనుమడు మొకరోజు మణికంఠకు ఈ విషయాన్ని చెప్పా బైక్‌ను రోడ్డు పక్కకు ఆపాడు. అలా ఆపిన కొద్దిసేపటికే శంకరయ్య ఒక్కసారిగా స్పృహతప్పి కింద పడిపోయాడు. కంగారుపడిన మనుమడు, స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, శంకరయ్య ను చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఆసుపత్రిలోని డ్యూటీ డాక్టర్ ఆయనను పరీక్షించి, అప్పటికే శంకరయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి కొడుకు దేవరకొండ శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్ తెలిపారు. శంకరయ్య అకస్మాత్తుగా మృతి చెందడంతో మందోల్లగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజనులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి

గిరిజన ప్రజాప్రతినిధికి మంత్రి పదవి కేటాయించి పూర్తి క్యాబినెట్ హోదా కల్పించాలి ముఖ్యమంత్రికి లేఖ రాసిన బంజారా సంక్షేమ సంఘం

మే 23, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజనులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తూ గిరిజన ప్రజా ప్రతినిధిని కి మంత్రి పదవి కేటాయించి పూర్తి క్యాబినెట్ హోదా కల్పించాలని బంజారా సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ జి. వీరన్న నాయక్, అధ్యక్షులు గుగులోత్ సజన్ నాయక్, ఎల్ దాస్య నాయక్ లు ముఖ్యమంత్రి కి లేఖ ద్వారా విన్నవించారు.

## కొత్తగూడెం శివారులో గుర్తుతెలియని వ్యక్తి మృతి

తుంగతుర్తి. మే 23. ప్రభాతవార్త

తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ శివారులో శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది. గ్రామస్తుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, మారోజు వీరన్న విగ్రహం క్రింద ఉన్న షెడ్‌లో సుమారు 45 ఏళ్ల వ్యక్తి మృతిచెందిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. మృతుడి వివరాలపై చుట్టుపక్కల విచారణ చేపట్టినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. మృతుడి వద్ద గుర్తింపు ఆధారాలు కూడా ఏవీ లభించలేదని ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. అనంతరం మృతదేహాన్ని తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీ గదిలో భద్రపరిచారు. మృతుడు ఆకుపచ్చతెలుపు రంగుల టీషర్ట్, బ్లూ గీతలు ఉన్న లుంగీ ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు 8712686036 నెంబర్ కు సమాచారం తెలపగలరని ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

మాడుగులపల్లి, మే 23 ప్రభాత వార్త



రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, నల్లగొండ ముద్దు బిడ్డ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో, కాంగ్రెస్ నాయకుల సమన్వయం తో, మిర్యాలగూడ ఎమ్మెల్యే ముఖ్య అతిథి హాజరై కేక్ కట్టింగ్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాడుగులపల్లి మాజీ జెడ్పిటీసీ పుల్లెంల సైదులు, యంగ్ అండ్ డైనమిక్ యూత్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, మాడుగులపల్లి సర్పంచ్ ఆరూరి నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న కళ్ల శ్రీనివాస్ రెడ్డి, శేపూరి సత్యనారాయణ, గౌని నిరంజన్, మంత్రాల వెంకట్ రెడ్డి, నెక్టర్ కేఫ్ కోటేష్,ఆటో నరేష్ భారీ కొండయ్య తదితరులున్నారు.

## అర్హులైన లబ్ధిదారులు చేయూత పెన్షన్ కు దరఖాస్తు చేసుకోవాలి

హాలియా పెద్దవూర మే 23 ప్రభాతవార్త

తుంగతుర్తి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులు చేయూత పెన్షన్ కు దరఖాస్తు చేసుకోవాలని తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మెండే ముత్యాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వృద్ధాప్య పెన్షన్ 58 సంవత్సరాలు పైబడిన వారు, వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈనెల 25 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులు కార్యాలయానికి వచ్చేటప్పుడు పాస్ ఫోటో, ఆధార్ కార్డ్ జిరాక్స్, బ్యాం కు పాసుబుక్ జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, ఓటర్ కార్డ్ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. వితంతు పెన్షన్ దారులు పై జిరాక్స్ లతోపాటు భర్త మరణ ధ్రువీకరణ పత్రం తీసుకురావాలన్నారు. దివ్యాంగులు పై జిరాక్స్ పత్రాలతో పాటు సదరం సర్టిఫికెట్ తీసుకురావాలన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులు చేయూత పెన్షన్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## కమలాపూర్ మండలంలో కొయ్యకాళ్ల మంటల బీభత్సం

మామిడి తోట, తాటి వనం బుగ్గి

కమలాపూర్: ప్రభాతవార్త

.కమలాపూర్ మండలంలో వరి కొయ్యకాళ్లను తగలబెట్టే నిర్లక్ష్యపు చర్య రైతుల పాలిట శాపంగా మారింది. గుర్తు తెలియని వ్యక్తులు పొలాల్లో వేసిన నిప్పు రైతుల జీవనాధారాన్ని కాల్చేస్తోంది. మర్రిపల్లిగూడెం గ్రామ శివారులో ఓ రైతు పొలంలోని కొయ్యకాళ్లకు నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న గూడూరు గ్రామవాసి అయిన చెన్నబోయిన మూర్తి కి చెందిన 5 ఎకరాల మామిడి తోటకు మంటలు అంటుకున్నాయి.

# జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

**చండూరు,మే23,ప్రభాతవార్త:**

ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా విస్తృత స్థాయి సమావేశం జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. శనివారం చండూరు మండలం కేంద్రంలోని గల ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పి అనుబంధ సంఘాల మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలంలు హాజరైమాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9రిజర్వేషన్లు అమలవుతున్న విషయం అందరికీ తెలిసిందేనని,ఈ సాధించుకున్న ఫలాలను మాదిగ నిరుద్యోగులు,విద్యార్థులు సంపూర్ణంగా సద్వినియోగం పరుచుకునే విధంగా



మందకృష్ణ మాదిగ గో టు విలేజ్ అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈనెల 25న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ పాల్గొంటారని పేర్కొన్నారు.మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ నల్లగంటి రమేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ,పట్టణ అధ్యక్షుడు ఇరిగి చరణ్ మాదిగ,,ఎమ్మెస్పి మండల అధ్యక్షుడు కూరపాటి శంకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాంపల్లి మండల అధ్యక్షుడు బుషిపాక నరేష్ మాదిగ,ఎమ్మెస్పి గట్టుప్పల్ నాయకుడు బరిగెల లింగయ్య మాదిగ,మండల అధ్యక్షుడు సాయిలు మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ మాదిగ,అశోక్‌మాదిగ,మహేష్ శంకర్ మాదిగ, గిరి మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ రాంబాబుకు ఘన సన్మానం



**మర్రిగూడ,మే23,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండల నూతన ఎస్.ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాంబాబును శనివారం మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కుమారస్వామి ఆధ్వర్యంలో నాయకులు ఎస్.ఐని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కుమారస్వామి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడటంలో రాజీ పడకూడదని,పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ న్యాయం చేయాలని కోరారు.ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో యువతను పట్టి పీడిస్తున్న మారక ద్రవ్యాలు (డ్రగ్స్),గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.యువతకు వీటివల్ల జరిగే నష్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని,అదేవిధంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎస్.ఐకి విజ్ఞప్తి చేశారు.ఎస్.ఐ రాంబాబు సానుకూలంగా స్పందిస్తూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు,ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.చట్ట వ్యతిరేక పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గ్యార గోపాల్,బీజేపీ నాయకులు పంగ యాదయ్య,అమాంచాల దామోదర్,పంగ లక్ష్మణ్,దండేటికార్ మహేష్,వడ్డేపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాండురంగారావు

**మర్రిగూడ,మే23,ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెల్లం పాండురంగారావు ఎన్నికయ్యారు.శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ని సార్ కళా ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజానాట్యమండలి నల్గొండ జిల్లా 4వ మహాసభలో చెల్లం పాండురంగారావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటే నా ప్రాణం,ప్రజల కోసం ప్రజా చైతన్యం కోసం,సామాజిక మార్పుకోసం నా పాట సాగుతుందని తెలిపారు.మండలంలోని



తమ్మడపల్లి గ్రామంలో జన్మించి గ్రామం మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నా పాట ద్వారా ఎదగడం సంతోషమని,నా పాట ప్రజల వైపు ప్రజా చైతన్యం కోసం పయనిస్తుందని నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడు నుండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండవసారి ఎన్నిక చేసిన జిల్లా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.విష సంస్కృతికి వ్యతిరేకంగా సమాజ హితం కోసం మంచివైపు పాటను తూటాగమలుచుకొని సమాజ చైతన్యంకోసం నా జీవిత ప్రయాణం కొలసాగుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

# రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించిన విద్యార్థులు



**కొండమల్లేపల్లి,మే23,ప్రభాతవార్త:**

పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో స్థానిక ఎస్పిఆర్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.స్థానిక ఎస్పిఆర్ పాఠశాలలో వేసవి సెలవుల్లో పాలిసెట్ ప్రవేశ పరీక్ష కోసం ఉచితంగా నిర్వహించిన శిక్షణ శిబిరంలో సుమారు 26 మంది విద్యార్థులు పాల్గొనగా,శనివారం వెలువడిన ఫలితాల్లో నలుగురు విద్యార్థులు అధిక మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డా.హిమావంత్‌రెడ్డి,కరస్పాండెంట్ రామ్‌రెడ్డి,డైరెక్టర్ వరప్రసాద్‌లు తెలిపారు. విద్యార్థులు బి.శ్రీనిజ 115 మార్కులతో 26వ ర్యాంకు, పి.శ్రీలాస్య110మార్కులతో 777 ర్యాంకు, టి. ప్రేమ్‌చంద్ 110 మార్కులతో 781 ర్యాంకును,గాయత్రి 679వ ర్యాంకును సాధించినట్లు తెలిపారు.ప్రతిభ చాటిన విద్యార్థులను ఎస్పీఆర్ పాఠశాల నిర్వాహకులు అభినందించారు.

### ఎరువులను,మందులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి...

**చండూరు,మే23,ప్రభాతవార్త:**

చండూరులోని విత్తన,ఎరువుల దుకాణాలను శనివారం వ్యవసాయ అధికారి పి.మల్లేశం తనిఖీ చేశారు.ఫర్టిలైజర్ నిర్వాహకులు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను,పురుగు మందులను ఎమ్మార్పీ ధరలకే రైతులకు విక్రయించాలన్నారు. విత్తనాలకు,ఎరువులు,పురుగుమందులకు సంబంధించినటు వంటి అన్ని రకాల అర్హత పత్రాలు కలిగిన వారు మాత్రమే వ్యాపారాలు



చేయాలని సూచించారు.అర్హత పత్రాలు లేకుంటే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.రైతులు పత్తి విత్తనాలను లైసెన్స్ ఉన్నటు వంటి డీలర్ల వద్దనే తీసుకోవాలన్నారు. విత్తనాలు అయిపోయిన తర్వాత ఖాళీ ప్యాకెట్లను, బిల్లుల ను పంటలు పూర్తిగా పండే వరకు భద్రపరు చుకోవాలని సూచించారు.నాగలి చాలు వర్షం కురిసినప్పుడు మాత్రమే విత్తనాలు నాటాలని తెలిపారు.

# మునుగోడు వార్త



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం....



**చండూరు రూరల్,మే23,ప్రభాతవార్త:**

సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు.మొత్తం 22 లక్షల,29వేల విలువగల 68 చెక్కులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెకోల రామేశ్వరరావు,ఇరిగి రాజు,బొమ్మరగొని సైదులు,మండల యువజన విభాగం అధ్యక్షులు సోము లింగస్వామి,పడసనగోని నాగేష్,బుర్కల ఎలెక్షన్,చొప్పరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం ఎల్ఓసి అందజేత



**మర్రిగూడ/గట్టుప్పల్,మే23,ప్రభాతవార్త:**

గట్టుప్పల మండల కేంద్రనికి చెందిన పగిల్ల కలమ్మ భర్త యాదయ్య నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో సీఎం సహాయనిధి నుండి మెంజూరు అయిన రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని శనివారం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులు పగిల్లా యాదయ్యకు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు దోర్నాల భరద్వాజ్ నేత మాట్లాడుతూ వెనుకబడిన ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా సీఎం సహాయనిధి నుండి వైద్య సదుపాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు.ఆపదలో ఉంటే ప్రతి ఒక్కరినీ ఆదుకునే వ్యక్తి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అని కొనియాడారు.

### రాజీవ్ ఆరోగ్యశ్రీ నూతన సీఈవోను కలిసిన ఎంప్లాయిస్

**మర్రిగూడ,మే23,ప్రభాతవార్త:**



రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ నూతన సీఈవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జెడ్.హనుమంత్ కొండిబా ఐఏఎస్‌ను శనివారం రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ స్కీమ్‌లో పలు సమస్యలతో పేషెంట్ మొట్టమొదటగా ఆరోగ్య మిత్ర దగ్గరికి వస్తారు కాబట్టి పూర్తిగా ఉచిత వైద్యం అందేలా మీ యొక్క సహాయ సహకారాలు పేద ప్రజలకు అందించి,ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని యూనియన్ నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య,ఉపాధ్యక్షులు సుమన్,హైదరాబాద్ అధ్యక్షులు రాజు,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రత్నం,నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

# వి.ఓ.ఎ అక్రమాలపై చర్యలు తీసుకొని వెంటనే తొలగించాలి

## సంఘబంధ సభ్యుల డిమాండ్





**నల్గొండ టౌన్ మే 23, ప్రభాతవార్త:** చింతపల్లి మండలం పీకే మల్లెపల్లి గ్రామ వి.ఓ.ఎ.గా పనిచేసిన గనిపల్లి మాధవి అక్రమాలపై చర్యలు తీసుకొని ఆమెను విధులను తొలగించాలని పి.కె.మల్లెపల్లి గ్రామ మహిళా సంఘ బందం అధ్యక్షురాలు బాడిగ అలివేలు, ఉపాధ్యక్షురాలు పోలె జంగమ్మ డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన వి.ఓ.ఎ గనిపల్లి మాధవిని విధుల నుంచి తొలగించాలని కోరుతూ చింతపల్లి మండలం పి.కె. మల్లెపల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు శనివారం డిఆర్డీఓ పీడీ శేఖర్ రెడ్డికు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా గ్రామంలో వి.ఓ.ఎ.గా పనిచేసిన గనిపల్లి మాధవి అక్రమాలపై గ్రామ కమిటీల ఆధ్వర్యంలో వి.ఓ.ఎ. మీద వచ్చిన ఆరోపణలు ఈనెల 18న నిరూపణ చేయడం జరిగిందని తెలిపారు. దీంతో గ్రామమహిళా సంఘ సభ్యులు, లీడర్లు ఆమెను విధులను తొలగించి తక్షణమే ఆమె చేసినటువంటి అక్రమ వసూళ్ళను రికవరీ జరగాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరిగిందన్నారు. మహిళా సంఘాల సభ్యులు, లీడర్ల నుండి అక్రమంగా వసూలుచేసిన డబ్బులను రికవరీ చేసి, ఆమె స్థానంలో మరో వి.ఓ.ఎ.ని నియమించాలని డిమాండ్ చేశారు. గ్రామస్తుడు కోట్ల మహేందర్ గౌడ్ మాట్లా డుతూ.. మా గ్రామంలో వి.ఓ.ఎ.గా పనిచేసిన గనిపల్లి మాధవి అక్రమాలపై గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఈనెల 18న గ్రామసభ నిర్వహించి ఆమెనువిధులను తొలగించాలని ఆమె చేసినటువంటి అక్రమ వసూళ్ళను రికవరీ జరగాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరిగిందన్నారు. తీర్మానం జరిగినపై అధికారులు ఆమెకు వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన డిఆర్డీఏ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ కమిటీలలో తీర్మానం జరిగితే కచ్చితంగా ఆమెని విధుల నుంచి తొలగిస్తామని, అక్రమాలకు పాల్పడినట్టు రుజువైతే ఆమెపై క్రిమినల్ కేసులు పెట్టి డబ్బులను రికవరీ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ బంధం మహిళలు, గ్రామ నాయకులు కొప్పోలు అమర్నాథ్ గౌడ్. దార్ల రాజు శ్యాంసుందర్, పూల నరేష్, వెంకటయ్య, గనిపల్లి వెంకటేష్, దార్ల శేఖర్, ముచ్చర్ల నరేష్, దార్ల ప్రభాకర్జి, జేల్లా అరవింద్, పబ్బు శ్రీకాంత్ తదితరులున్నారు.

# పాలిసెట్ ఫలితాల్లో న్యూ స్కూల్ విద్యార్థి ప్రతిభ

**నల్లగొండ, మే 23, ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణ కేంద్రంలోని యటకన్నరెడ్డి కాలనీలోనీ న్యూస్ పాఠశాల విద్యార్థి నేలపట్ల లోకేష్ కుమార్ పాలిసెట్2026 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 120 మార్కులకు 118 మార్కులు పొంది 35వ ర్యాంక్ సాధించాడు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ గంట్ల అనంత రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి లోకేష్ కుమార్ సాధించిన ఈ విజయం ఎంతో గర్వకారణమని కొనియాడారు. ఉపాధ్యా యుల నిరంతర పర్యవేక్షణ, పాఠశాల రూపొందించుకున్న ప్రత్యేక విద్యా ప్రణాళిక, మరియు క్రమశిక్షణతో కూడిన కృషితోనే ఈ ర్యాంక్ సాధ్యమైందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు తమ విద్యాసంస్థ కట్టుబడి ఉంటుందని,




ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో కూడా న్యూస్ విద్యాసంస్థ జిల్లాలోని అగ్రగామిగా నిలిచిందని ఆయన వివరించారు. ర్యాంక్ సాధించిన లోకేష్ కుమార్ కు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ మరియు 36వ డివిజన్ కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, ప్రిన్సిపాల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, అలుగుబెల్లి స్పందన, మరియు ఉపాధ్యాయులు పర్వత్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, కవిత పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

### మంత్రి కోమటిరెడ్డికి బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ టౌన్ మే 23, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్ శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. వారి వెంట పలువురు కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మంత్రిని కలిసి శాలువా కప్పి బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# బాలల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## కట్టంగూర్ సర్పంచి ముక్కాముల శ్యామల శేఖర్



**కట్టంగూర్, మే 23, ప్రభాతవార్త,** గ్రామీణ ప్రాంతాల్లో బాలల హక్కుల రక్షణ, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ పిలుపునిచ్చారు. అంబటివాగులో బాలల చట్టాలు, కుటుంబ ప్రయోజనాల ప్రభుత్వ పథకాల అనుసంధానం (గవర్నమెంట్ స్కీమ్స్ ఫర్ ఫ్యామిలీ బెనిఫిట్ లింకేజెస్) పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది మాట్లాడుతూ.. సమాజంలో బాల్యవివాహాల వల్ల బాలికలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో బాలలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నివారణ, చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ, మరియు కేంద్ర ప్రభుత్వ మిషన్ వాత్సల్య పథకం ద్వారా లభించే ప్రయోజనాల గురించి తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏనుగు సైదులు, పురకారం శ్రీను, ఏకుల సుజాత సైదులు, శ్రీరామ్ సంధ్య వీరేశం, కళ్లెం నాగేశ్వర రావు పాల్గొన్నారు. అలాగే జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సిబ్బంది రేవతి, అశ్విత, ఎన్జీవో ప్రతినిధులు శోభారాణి, ఝాన్సీ, కవిత, అంగన్‌వాడీ టీచర్ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

## మంత్రి క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్



**నల్గొండ టౌన్ మే 23, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం స్థానిక ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం, మదర్ థెరిసా ఆశ్రమంలో అల్పాహారం, పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కోమటిరెడ్డి సేవా భావాన్ని గుర్తుచేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపు కున్నారు. వికలాంగుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, అభిమానులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ జూకూరి రమేష్, తిప్పర్తి పిఏసిఎస్ ఛైర్మన్ పాశం సంపత్ రెడ్డి, రాగి మురళి, మాతంగి శోభన్ బాబు, లక్ష్మణ్, కత్తుల సతీష్ తదితరులు ఉన్నారు.

# దైవచింతలతోనే మానసిక ప్రశాంత కలుగుతుంది

## బిఆర్ఎస్ రాష్ట నాయకులు వడ్త్య రమేష్ నాయక్



**పెద్ద అడిశర్లపల్లి,23 మే ప్రభాతవార్త:** దైవచింతలతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ నాయక్ అన్నారు, శనివారం నాడు పి ఏ పల్లి మండలం లోని నక్కల పెంట తండ లో కొలువైన శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో తన స్వంత నిధులతో బోర్ వేయించి ఆయన చేతుల మీదగా ప్రారంభించడంజరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని ప్రజలందరికీ నిత్యము అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని ఆయన అన్నారు, పిఏపల్లి మండల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ నాయకులు,ఉప సర్పంచ్ జోహార్ లాల్, గురుస్వామి మోతిలాల్, గుడి ఛైర్మన్ శ్రీధర్, పెద్దలు ధర్మ నాయక్, మోతిలాల్, చందా, గణేష్, వస్త్రం, చందూ,జైత్రం, మగ్త, అంతిలాల్, పుట్టంగండి జోహార్ల లాల్,వద్దిపట్ల మాజీ సర్పంచ్ రామావత్ అమృ నాయక్, అజ్మపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ.మల్లపురం మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మురళి, మల్లపురం మాజీ సర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు అజయ్, గ్రామ పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో అట్టహాసంగా సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

**రూ.100 కోట్లతో వేద పాఠశాల, దీక్షాపాల మండపం నిర్మాణాలకు శ్రీకారంకంచి కామకోటి పీఠాధిపతి సమక్షంలో వైభవంగా పూజలు**

**యాదగిరిగుట్ట అంతా హై అలర్ట్.. భారీ పోలీస్ బందోబస్తు**

యాదాద్రి భువనగిరి బ్యూరో, యాదగిరిగుట్ట, మే 23 ప్రభాతవార్త



: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అట్టహాసంగా నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వేద పాఠశాల, దీక్షాపాల మండపం, వాయువ్య దిశలో షెడ్లు, మెట్ల మార్గం పైకప్పు నిర్మాణం తదితర పనులకు సంబంధించి జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వైభవం, అధికారిక హంగులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఎం రాక నేపథ్యంలో యాదగిరిగుట్ట మొత్తం ఉదయం నుంచే పోలీస్ ఆధీనంలోకి వెళ్లింది. ఉదయం 6.30 గంటల నుంచే భారీ సంఖ్యలో భద్రతా సిబ్బంది వైకుంఠ ద్వారం, పాత బస్టాండ్, తులసి కాటేజీ, కొండపైన టెంపుల్ సిటీ, కొత్త బస్టాండ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, రింగ్ రోడ్డు తదితర ప్రాంతాలను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఉదయం 7 గంటల నుంచే యాదగిరిగుట్టలో హై అలర్ట్ ప్రకటించి ప్రతి వాహనం, ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సీఎం హెలికాప్టర్ కొండపై హెలిప్యాడ్ వద్ద దిగుతారని భావించిన అధికారులు, భద్రతా సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి నేరుగా టెంపుల్ సిటీకి చేరుకోవడంతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. కొండపై ఉన్న అధికారులు హుటాహుటిన టెంపుల్ సిటీకి చేరుకుని సీఎంకు ఘన స్వాగతం పలికారు. కొద్దిసేపు హెలిప్యాడ్ వద్దనే నిరీక్షించిన సీఎం అనంతరం భూమిపూజ జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. భూమిపూజ కార్యక్రమం కోసం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. సుమారు 200 మంది కూర్చునేలా భారీ షెడ్డును నిర్మించి, వీఐపీలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, భక్తులు, సామాన్య ప్రజల కోసం ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, కూర్చునే సదుపాయాలు, వైద్య సహాయం తదితర ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే వేదపండితులు చతుర్వేద పారాయణాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. వేదఘోషల మధ్య సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమ ప్రాంగణానికి చేరుకోగా భక్తులు, ప్రజాప్రతినిధులు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. ఉదయం 9 గంటల 37 నిమిషాలకు కర్కాటక లగ్న పుష్కరాంశ సుముహూర్తంలో భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , అద్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం, సీఎంఓ కార్యదర్శి శ్రీనివాసరాజు,దేవదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ కమిషనర్ ఎం.హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ఉన్నతాధికారులు, సంబధిత అధికారులు పాల్గొన్నారు. భూమిపూజ కార్యక్రమానికి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీ ప్రత్యేకంగా హాజరై వేద మంత్రోచ్చారణల నడుమ పూజలు నిర్వహించారు. కంచి కామకోటి పీఠానికి చెందిన సుమారు 200 మంది విద్యార్థులు వేదపారాయణాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చారు. గణపతి పూజ, కలశ స్థాపన, శంకుస్థాపన, నవగ్రహ పూజలు మంగళవాయిద్యాల నడుమ గంటన్నరపాటు వైభవంగా



సాగాయి. సీఎం రాకకు ముందుగానే భూమిపూజ జరిగే ప్రాంతంలో సుమారు రెండు అడుగుల లోతు వరకు తవ్వకాలు పూర్తి చేసి పూజా కార్యక్రమాలకు సిద్ధం చేశారు. అనంతరం చేపట్టనున్న నాలుగు ప్రధాన నిర్మాణాలకు సంబంధించి ప్రత్యేక శిలాఫలకాలను ఏర్పాటు చేశారు. వాటికి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీ చేతుల మీదుగా తిలకం దిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు సమాచారం. యాదగిరిగుట్టను దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయడంతో కొంతసేపు భక్తులకు ఇబ్బందులు ఎదురైనప్పటికీ, పోలీస్ శాఖ సమన్వయంతో పరిస్థితిని అదుపులో ఉంచింది. మొత్తం కార్యక్రమం ఆధ్యాత్మిక, రాజకీయ, అధికారిక హంగులతో ఘనంగా ముగిసింది.

---




# ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ని విమర్శించే అర్హత మీకు లేదు

## కాంగ్రెస్ జిల్లా నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి

బీబీనగర్, మే 23 ప్రభాతవార్త:



రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మీకు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి కి అవగాహన లేకపోవడం వల్ల ఇలా జరుగుతుందని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. మీకు ఉన్న అతి తెలివితేటలు మా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి లేవు అని ఎద్దేవ చేశారు. మాజీ ఎమ్మెల్యే పీఏ ల పేరు మీద కాంట్రాక్ట్ లు చేసిన చరిత్ర మీది అని అన్నారు. ముగ్దుంపల్లి వాగు నుండి ఇసుక తీసుకువచ్చి బీబీనగర్ ప్రజలను మోసం చేసి సీసీ రోడ్లు వేయించిన చరిత్ర మీది అని అన్నారు. గతంలో మీరు చేసిన అవినీతి పై బహిరంగ చర్చకు రమ్మని చెప్పిన రాకుండా దాటవేసిన చరిత్ర మీదని అన్నారు. మీ బంధువుల భూమిలో నుండి బునాది గాని కాలువ అలైన్ మెంట్ మార్చిన చరిత్ర మీది కాదా అని అన్నారు. అలైన్ మెంట్ మార్చడం వల్ల బ్రాహ్మణపల్లి గ్రామ రైతులు చాలా ఇబ్బందులు గురవుతున్న మాట వాస్తవం కాదని ప్రశ్నించారు. మీలాగా మా ఎమ్మెల్యే చేయలేదని గుర్తు చేశారు. మీకు రాజకీయ పిచ్చి తప్ప నియోజకవర్గ ప్రజల పట్ల, వారి సంక్షేమ పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. స్థానికేతరుడవు కాబట్టే భువనగిరి నియోజకవర్గం ప్రాంత ప్రజల మీద మీకు అభిమానం, ప్రేమ లేదు అని అన్నారు. భువనగిరి నియోజకవర్గం బిడ్డ అయిన అనిల్ కుమార్ రెడ్డి ఈ ప్రాంతం పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని, అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటున్న వ్యక్తి అనిల్ కుమార్ రెడ్డి అని అన్నారు. మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏ రోజైనా రైస్ మిల్లు దగ్గరికి వెళ్లి అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించారా, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రైస్ మిల్లర్ల దగ్గరికి వెళ్లి రైస్ మిల్ లో ఉన్న ప్రస్తుత పరిస్థితులను ఆరా తీయడం జరిగిదని, ఆదిశగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికారులను సన్నద్ధం చేశారని అన్నారు. రైతులకు సంబంధించి ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్య పడవద్దు అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారని తెలిపారు. ఇంకోసారి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాజకీయ మైలేజ్ కోసం విమర్శలు చేయడం సరియైన పద్ధతి కాదని అన్నారు. మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువత కోసం ఏనాడైనా ఆలోచించారా అని అన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ ప్రాంతా నిరుద్యోగ యువత కోసం మెగా జాబ్ మేళా లాంటి కార్యక్రమాలు నిర్వహించి ఎందరికో ఉద్యోగాలు కల్పించిన చరిత్ర తెలుసుకోవాలని అన్నారు. పది ఏళ్ల మీ ప్రభుత్వ హాయంలో పేదవారికి ఒక్క ఇల్లు నిర్మించి ఇచ్చిన చరిత్ర మీకు లేదని అన్నారు. నియోజకవర్గంలోని పేద ప్రజలకు 750 ఇండ్లు మొదటి విడతలో ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దేనని అన్నారు. ఇకనైనా పనికిరాని విమర్శలు చేయడం మానుకొని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోవడంలో సూచనలు ఇవ్వాలి తప్ప పనికిరాని విమర్శలు చేయడం మానుకోవాలని హితువు పలికారు

---

# ఘనంగా యువజన,క్రీడల వారోత్సవాలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త




:జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరం శుక్రవారం యువశక్తితో కిక్కిరిసిపోయింది. ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ సాధన , కనెక్టింగ్ టాలెంట్ విత్ అపర్చ్యునిటీస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు, క్రీడాకారులు, శిక్షణార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, టూరిజం పోలీస్ సిబ్బందితో కలిపి 500 మందికిపైగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఏ. భాస్కర్ రావు మాట్లాడుతూ యువతలో అపార ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశాల కొరత వల్ల చాలామంది వెనుకబడుతున్నారని అన్నారు. యువత ప్రతిభను పరిశ్రమలు, సంస్థల అవసరాలతో అనుసంధానించే వేదికే ఉద్యోగ సాధనని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీలు మాత్రమే సరిపోవని, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన వంటి నైపుణ్యాలు ఎంతో అవసరమని సూచించారు.ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు ప్రజాప్రతినిధుల సమక్షంలో నియామక పత్రాలు, సర్టిఫికెట్లు అందజేశారు. 2వ ఎడిషన్ సీఎంస్ కప్-2025 విజేతలను ఘనంగా సన్మానించారు. విధుల్లో ప్రతిభ కనబర్చిన టూరిజం పోలీస్ సిబ్బందికి శాలువాలతో సత్కారం నిర్వహించారు.రెజ్లింగ్, జూడో, కిక్ బాక్సింగ్, అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అధికారులు అభినందించారు. భోంగిర్‌కు చెందిన తోటకూరి శివాని, చంద్రశేఖర్, మరికొండ గణేష్, బానోతు అనిల్ కుమార్, రవి కుమార్ అథ్లెటిక్స్ విభాగంలో ప్రతిభ చాటగా, జూడోలో హర్షవర్ధిని, హెబా కామ్రీన్ పతకాలు సాధించారు. పెయింటింగ్ పోటీల్లో ఆర్. సింధు, ఎం. హర్షిత, సీహెచ్. హర్షిత విజేతలుగా నిలిచారు. డ్యాన్స్ పోటీల్లో సిరివల్లి, కే. వాణి, లహరి బృందం ఆకట్టుకుంది. కార్యక్రమంలో డీఐసీ జనరల్ మేనేజర్ రవీందర్, ఆలేరు ఐటీఐ ప్రిన్సిపాల్ హరికృష్ణ, ఏటీసీ ట్రైనింగ్ ఆఫీసర్ రఘునాథ్, మై భారత్ అధ్యక్షుడు అంబేద్కర్, యువజన సంఘాల నాయకులు, కార్యాలయ సిబ్బంది జానకిరాములు, మురళి, రేఖ, జయ, రాజశేఖర్, రేణుక, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

**మిర్యాలగూడ,మే 23 ప్రభాతవార్త**

మిర్యాలగూడ నియోజకవర్గంలోని మాడ్గులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అధికారులతో కలిసి శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వసతులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకాలను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలోపరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన స్థానిక రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతేనని, నియోజకవర్గంలోని రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు



తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి , ఐకేపీ ఏపీఎం, ఐకేపీ సీసీలు, వీఓఏలు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక భగవద్గీత పారాయణం

**మిర్యాలగూడ, మే 23 ప్రభాతవార్త**



వెంకటేశ వైభవం వారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎన్నెస్పీ క్యాంపు మైదానంలో నిర్వహిస్తున్న అష్టోత్తర శతకుండాత్మక శ్రీ సుదర్శన సహిత లక్ష్మీనరసింహ మహాయాగ పూజలు శనివారం నాలుగో రోజు శాస్త్ర యుక్తంగా జరిగాయి. రుత్వికుల పూజల అనంతరం శ్రీమద్రామాయణ హవన కార్యక్రమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం 120 మంది భక్తులు సామూహిక భగవద్గీత పారాయణం చేయగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గొల్ల గోకు సాయిలు యాదవ్, శ్రీవెంకటేష్ వైభవం వ్యవస్థాపకులు శ్రీమన్ కొండపాక వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

**భువనగిరి రూరల్ మే 23 ప్రభాతవార్త**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం జిల్లా



కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పేదలకు రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ వెంకటరెడ్డి జననం పేద ప్రజలకు ఒక వరం అని గత 35 సంవత్సరాలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యువజన కాంగ్రెస్ నాయకునిగా పేద ప్రజలకు సేవలు చేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమర నిరాహార దీక్ష చేసిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, నాయకులు గ్యాస్ చిన్న, పోకల నాగరాజు, చిన్నగారి బలరాం, నువ్వుల రాజు, మసూద్,జంగిటి వరుణ్, దాసరి మధు,మణికంత, సాయి మాధవరెడ్డి, సిద్ధూ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సురేంద్రపురిలో జగద్గురు శంకరాచార్య ప్రత్యేక పూజలు

**భువనగిరి రూరల్ మే 23 ప్రభాతవార్త**



భువనగిరి మండల పరిధిలోని సురేంద్రపురి ఆలయంలో శనివారం జగద్గురు శంకరాచార్య విజయేంద్ర సరస్వతి ఆధ్వర్యంలో పంచముఖ హనువదీశ్వర ఆలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కుందా ప్రతిభ దంపతులు, ప్రతీక్ భూషణ్ ట్రస్ట్ మెంబర్ గడ్డం సోమచంద్రుడు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యేలు

**అడ్డగూడూరు, మే 23 ప్రభాత వార్త:**



మండల పరిధిలోని కోటమర్తి గ్రామానికి చెందిన చిప్పలపల్లి నాగయ్య అనారోగ్యంతో మృతి చెందగా.. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం శనివారం గ్రామానికి చేరుకొని నాగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగయ్య కుటుంబం నిరుపేద కుటుంబమని తెలుసుకున్న ఎమ్మెల్యేలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందజేసి, ప్రభుత్వం నుంచి అందే సహాయ సహకారాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఇదే సందర్భంగా గ్రామానికి చెందిన బూర్గుల సైదులు పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేలు ఆయనను ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిత్తలూరి సోమన్న, బాలెంల విద్యాసాగర్, జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వివో ల దీక్షకు మద్దతు నిచ్చిన సర్పంచ్

**ఆత్మకూర్ ఎం మే 23 ప్రభాతవార్త**




ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో వివో లకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ శనివారం నాడు ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో లకు మద్దతుగా సర్పంచ్ బీసీ ధనలక్ష్మి చందర్ గౌడ్ మద్దతు తెలుపుతూ సంఘీభావం ఆమె వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా గా వివో లాగా పనిచేస్తున్న సమస్యలను వెంటనే ప్రభుత్వం సమస్యలను పరిష్కారం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజు, నరసింహ, లావణ్య, సురమాంబ, తదితరులు పాల్గొన్నారు.




# కళల ద్వారా ప్రజలను చైతన్య పరచడమే లక్ష్యంగా పనిచేస్తా

**మిర్యాలగూడ, మే 23. ప్రభాతవార్త:.**



కళ కళ కోసం కాదని కళ ప్రజల కోసమే అని కలల ద్వారా ప్రజలను చైతన్యపరిచి సమాజంలోని మూఢ నమ్మకాలు అన్యాయాలపై పోరాడ మేనని అందుకు వాటి ద్వారా ప్రజలను చైతన్యపరచడమే లక్ష్యంగా పని చేస్తానని తెలంగాణ ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వెన్నెల వెంకన్న అన్నారు. ఈనెల 22న నల్లగొండలో నిర్వహించిన మండలి నాల్గవ జిల్లా మహా సభల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మాట్లాడుతూ సామాజిక రుగ్మతులు, అక్రమాలు అన్యాయాలపై కళల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజానాట్యమండలిని విస్తృత పరుస్తానన్నారు. కళాకారుల హక్కుల, సంక్షేమం కొరకు కృషి చేస్తానని, అందుకు జిల్లా వ్యాప్తంగా పలు వేదికల ద్వారా తమ వాణి వినిపిస్తానన్నారు. ఈనెల 25, 26 తేదీల్లో హైదరాబాదులో జరిగే మండలి నాలుగవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు. తన నియమకానికి సహకరించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే.శ్రీనివాసులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రవణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లకు ప్రత్యేక విప్లవాభినందనలు తెలియజేశారు.

# ఏన్యుమారేటర్లకు సరైన సమాచారం ఇవ్వాలి

**మిర్యాలగూడ, మే 23 ప్రభాతవార్త**



జనాభా లెక్కల సేకరణ కోసం జరుగుతున్న జనగణనలో మిర్యాలగూడ పట్టణ ప్రజలు సరైన సమాచారాన్ని గణాంకాల కోసం వచ్చే ఉపాధ్యాయ ఏన్యుమారేటర్ లకు అందించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయ వివరాలు సేకరించేందుకు వచ్చిన అధికారులు, పలు వివరాలను కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలిచ్చే ఘనంకాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్తులో నిధుల మంజూరు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటుందని ప్రజలు నిక్కచ్చమైన సమాచారాన్ని అందించాలని కోరారు. టిపిఓ శంకర్, ఏన్యుమారేటర్ శంకర్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు

# ఉచిత పెరుగన్నం పంపిణీ చేసిన గుడిపాటి నవీన్, శేఖర్ రెడ్డి

**మిర్యాలగూడ, మే 23 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని బిఎల్అర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం 3 వేల మందికి పంపిణీ చేసే ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం శనివారం 39వ రోజుకు చేరుకుంది. ఉచిత పెరుగన్నం కాంగ్రెస్ జిల్లా నాయకులు గుడిపాటి నవీన్, దేశిడి శేఖర్ రెడ్డి లు ప్రారంభించి పెరుగన్నం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి విచ్చేసే ప్రజలకు,రైతులకు, ఉపశమనం కోసం రోజు సుమారు 3 వేల మందికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య

## ఎండిఓ సోమ సుందర్ రెడ్డి

**నేరేడుచర్ల మే 23 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య లభిస్తుందని ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయుడు ఎల్ శ్రీనివాసరావులు అన్నారు, శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె ఆధ్వర్యంలో కల్లూరు గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలోమాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, లతోపాటుగా, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉదయం రాగిజావ, వారానికి మూడుసార్లు కోడిగుడ్లతో కూడిన పౌష్టి కాహారం అందిస్తారనీ, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, డిజిటల్ విద్య, మంచి పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, పరిశుభ్రమైన తాగునీటి వసతి, బాల బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఉన్నాయనీ, ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సౌకర్యాలను కల్పిస్తుందనీ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పాలని కోరారు. కర్యులర్ అంశాలతో పాటు, కంప్యూటర్ విద్య, రోబోటిక్స్, ఒరిగామి, క్రాఫ్ట్, క్రీడలు, తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తామనీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్




దిన్నె పిల్లల సమగ్రాభివృద్ధికి, సమతుల మానసిక వికాసానికి కృషి చేస్తుందనీ, నాణ్యమైన మానవవనరుల తయారీ కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పి తద్వారా పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు, పలువురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల గురించి ఆంగ్లంలో మాట్లాడి గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు , అనంతరం కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, అనిల్ కుమార్, సైదులు, లింగయ్య వివిధ రాజకీయ పక్షాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జి రామ్ జి కూలీలకు కనీస వసతులు కల్పించాలి

## వ్య.కా.సం. నేత ధనుంజయ



**నేరేడుచర్ల మే 23 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చిన జిరామ్ జి పథకం కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయక కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళి పాళ ధనుంజయ నాయుడు కోరారు, నేరేడుచర్ల మండలం ఫతేపురం గ్రామంలో పనిచేస్తున్న కూలీలను కలిసిన సంద ర్భంగా మాట్లాడుతూ కూలీలకు కనీసం వసతులు లేవని తాగటానికి మంచినీళ్ల కూడా ఏర్పాటు చేయలేదని చట్టంలో పొందుపరిచిన మెడికల్ కిట్లు గుడారాలు పనిముట్లు అవన్నీ అధికారులు ఇవ్వటం లేదని అక్కడ ఉన్నటు వంటి అధికారులు నామమాత్రంగా కాలం గడుపుతున్నారని ఉపాధి హామీలో దాదాపుగా స్త్రీ పురుషులు ఇద్దరు సమానమే పనిని పొందటంలో పొందటంలో మాత్రం మహిళలు కార్మికులు ముందున్నారు ఉపాధి హామీ మహిళా కార్మికులభాగ స్వామ్యం పెద్ద ఎత్తున ఉన్నందున వారికి వచ్చిన కూలి డబ్బులు అధిక భాగంగా ఇంట్లో పిల్లల చదువులకు వారి పౌష్టికాహారం అందించడానికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు దీంతో దేశ ఆర్థిక అభివృద్ధి పెరిగిందని స్వయాన దేశ ఆర్థిక నిపుణులు స్పష్టంగా చెప్పారని తెలిపారు ఉపాధి కూలీలకు పని ప్రాంతాలలో ఎండ వేడిమి ఉన్నప్పుడు సేద తీరడానికి గుడారాలు ఏర్పాటు చేయడం ఉపాధి పనిలో కూలీలకు వడదెబ్బ తగిలినప్పుడు ఫస్ట్ ఎయిడ్ కింద మెడికల్ కిట్లు తాగునీరు మజ్జిగ 100 రోజులు పని పూర్తి చేసుకున్న ప్రతి ఉపాధి కూలీ గడ్డపారలు పనిముట్లు అందజేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పలికే భరత్ దోమకొండ మనోజ్ పార్లనభోయిన వెంకటమ్మ సావిత్రమ్మ సుష్మ చిత్రం సోమిరెడ్డి నర్సి రెడ్డి నాగమణి రవి రంగారెడ్డి జగన్ జయమ్మ పాల్గొన్నారు

# మా కరెంట్ కష్టాలు తీర్చండి

### నాలుగు గ్రామాల్లో లైన్మెన్ లేక ఇబ్బందులు

### చిన్న సమస్య వచ్చిన కరెంటు కతం

### వెంటనే లైన్మెన్లను నియమించాలి

**హుజూర్ నగర్ రూరల్, మే 23, ప్రభాతవార్త** మండలంలోని పలు గ్రామాల్లో రెగ్యులర్ లైన్‌మెన్ లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర కరెంటు కష్టాలు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఏదైనా కరెంటు సమస్య తలెత్తితే లైన్మెన్ ఉంటే సమస్య వెంటనే పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందని, లైన్మెన్ లేకపోవడంతో కరెంటు సరఫరాలో ఈ చిన్న సమస్య వచ్చినా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కరెంట్ సరఫరా లో ఏ చిన్న సమస్య కలిగిన ఇక కరెంటు కతం. పోయిన కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. ఎన్నిసార్లు ఉన్నతాధి కారులకు చెప్పిన ఫలితం మాత్రం లేదని, లైన్మెన్ లను ఏర్పాటు చేయాల్సిన అధికారులు పట్టించుకోక పోవడం పట్ల గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో కరెంట్సమస్యలు ఉన్నాయని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.కరక్కాయలగూడెం, బూరుగడ్డ ,మర్రిగూడెం, గోపాలపురం, మున్సిపల్ పరిధిలోని మాధవరాయిని గూడెం గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న లైన్ మెన్ నెలరోజుల క్రితం ప్రమోషన్ రావటంతో అక్కడ నుంచి మరోప్రాంతానికి బదిలీ అయ్యారు. అప్పటినుంచి జూనియర్ లైన్ మెన్ నాలుగు గ్రామాల్లోని విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసం పని చేస్తున్నా ,త్రీపేస్ కరంటు సమస్యతో మంచినీటి బోర్లకు విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల గ్రామాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు తరచూ తీవ్ర త్రాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . చిన్నపాటి గాలి దుమారానికి ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగినా, ఫ్యూజులు పోయినా సరిచేయడానికి సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో గత రెండు మూడు రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి గ్రామాల్లోని ప్రజలు అంధకారంలో మగ్గాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . వేసవి



కావటంతో గ్రామాల్లో విద్యుత్ వినియోగం పెరగటంతో ట్రాన్స్ఫార్మర్ లపై లోడు పడుతుందని ట్రాన్స్ఫార్మర్ లను కెపాసిటీ పెంచాలని ప్రజా ప్రతినిధులు ద్వారా పలుమార్లు విన్నవించుకున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు .అసలే భానుడి భగభగల తో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగడం వల్ల ఉక్కపోత, వడగాల్పులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు . సాయంత్రం వీచే గాలి దుమారాలకు పడిపోయిన స్తంభాలను వెంటనే సరిచేయకపోవడం వల్ల గ్రామస్తులకు, పశువులకు ప్రాణప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని 4 గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి వెంటనే ఒక లైన్ మెన్ , మరో అసిస్టెంట్ లైన్ మన్ లను వెంటనే నియమించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు .






# ప్రియా సిమెంట్‌లో ఉచితంగా గుండె వైద్య పరీక్షలు

**మేళ్ళచెరువు మే 23 ప్రభాతవార్త:**



మండలములోని రామాపురం గ్రామ ములో గల ప్రియా సిమెంట్యారి ప్రియా ప్రాథమిక ఉచిత వైద్యశాలలో శనివారం గుండె వైద్యనిపుణులచే ఉచితంగా గుండె వైద్య పరీక్షలు టుడెకో, ఇ.సి.జి. తో పాటు పలురకాల రక్తపరీక్షలను నిర్వ హించి ఉచితవైద్యం అందిం చారు. వైద్యశాలలో పరిశ్రమ యాజ మాన్యం నలుగురు ప్రముఖ వైద్యులను ఏర్పాటుచేసి ప్రతిరోజు ఉచిత వైద్యం, ఉచితమందులను అందిస్తున్నారు. ఇదికాక ప్రతినెలలో ఖమ్మం కిమ్స్ వైద్యశాల నుంచి ప్రముఖ గుండె వైద్యనిపుణులను వచ్చే ఏర్పాటుచేసారు. రామాపురంతోపాటు పరిసర గ్రామాల ప్రజలంతా ప్రియావైద్యశాలలో ప్రతినిత్యం ఉచిత వైద్యం, ఉచితమందులను సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమ అధికారులు కోరారు. ఈ కార్యక్రమము లో డాక్టర్ శ్రీరామ్ వెంకటప్రసాదు, సీనియర్ సి.యం.ఓ., డాక్టర్ డి.చంద్రకాంత్, డాక్టర్ జి.సతీష్ కుమార్, డాక్టర్ కె. హిమబింధు, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ క్రిష్ణకిషోర్, ఎడ్మిన్ జి. సతీష్తోపాటు ల్యాబ్ టెక్నీషియన్లు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు

**మేళ్ళచెరువు మే 23 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో శనివారం సందర్భముగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, కుంకుమార్చనలు, అభిషేకములు, ఆరాధనలు, హారతులు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నరసింహాచార్యులు, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహన క్రిష్ణమాచార్యులు, నల్లాన్నక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బటర్ శేషుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చేనేత సహకార కార్పొరేషన్ చైర్మన్ దూ్డ వెంకటరమణకు సన్మానం

**హుజూర్ నగర్ టౌన్, మే 23, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకట రమణను శనివారం హుజూర్ నగర్ కు చెందిన సూర్యాపేట జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొడ్డ గోవిందరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అదే విధంగా జిల్లాలో పద్మశాలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయనకు వివరించారు. చేనేత కార్మిక సమస్యలపై చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకార మంతో పరిష్కరించే విధంగా సహక రించాలని, కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీష్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సమ్మెట సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు




# అభివృద్ధి పనులకు శ్రీకారం

యాదగిరిగుట్ట మే 23 ప్రభాతవార

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధీనంలోని టెంపుల్ సిటీలో సుమారు 43.79 కోట్ల రూపాయలతో వేద పాఠశాల 9.86 కోట్లతో కొండపైన స్వామివారి నిత్య కళ్యాణ మండపం 1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి పైకప్పు ఒకటి పాయింట్ 34 కోట్లతో రథసాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి 43.12 కోట్లతో దీక్షాపరుల మండప సదనం నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. వేద పాఠశాలను దాదాపు 15 ఎకరాల విస్తీర్ణంలో 1,40,000 చదరపు అడుగుల వైశాల్యంతో మూడు దశలలో ఈ నిర్మాణం కొనసాగుతుందని అధికార వర్గాలు వెల్లడించాయి ఈ పాఠశాలలో ఒకేసారి 500 మంది వేద విద్యను అభ్యసించే విధంగా ఈ నిర్మాణం జరిగేందుకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు విద్యార్థులకు అవసరమైన వసతి నివాస భవనాలు ఆధునిక డైనింగ్ హాలు కూడా ఇక్కడే నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , మరి నల్గొండ జిల్లా మంత్రి ఎస్సీ ఎస్టీ శాఖ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్పు బీర్ల అయిలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఈవో భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు





**భూమి పూజకు హాజరుకాని ప్రధానాలయ అర్చకులు**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం లోని టెంపుల్ సిటీలో 43 కోట్లతో నిర్మించ తలపెట్టిన వేద పాఠశాల నిర్మాణ భవన అ శంకు స్థాప నకు యాదాద్రి ప్రధానాలయ అర్చకులు ఎవరు హాజరు కాకపోవడం అందరిని ఆశ్చ ర్యానికి గురి చేసింది. ప్రభు త్వం నిర్మించ తలపెట్టిన ఈ బృహత్కా ర్యానికి ఆలయ అర్చకులు ఎవరు హాజరు కాలేదని దేవస్థాన అధికారులు గుస గుసలు వినిపించాయి. గతంలో సీఎం కేసీఆర్ హయాంలో పూర్తిగా ఆలయ అర్చకులతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో వైష్ణవ క్షేత్రంలో బ్రాహ్మణులతో ఈ కార్యక్రమా న్ని నిర్వహించ డంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ విషయంపై ఆలయ అర్చకులను అడు గగా దేవస్థానం ఈవో భవాని శంకర్ ఆలయ ప్రధాన అర్చ కులకు ఇద్దరికి మాత్రమే ఈ భూమి పూజ కార్యక్రమం లో హాజరవ్వడానికి ఆదే శాలు ఇచ్చారని అర్చకులు కొందరు తెలిపారు. గతంలో కేసీఆర్ హయాంలో చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో పాంచరాత్రాగమ సిద్ధాంతం ప్రకారం జరిగిన ప్రధాన ఆలయ నిర్మాణ కార్యక్రమా నికి ఆలయ అర్చకులు ప్రధాన పాత్ర పోషించారు. కానీ ప్రస్తుతం జరిగిన భూమి పూజలో వైష్ణవ క్షేత్రం గా పెరుగాంచిన నరసింహ క్షేత్రంలో శివాలయ స్మార్తులచేత ( బ్రాహ్మణులు) ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆలయ అర్చకులు పోకింత ఆగ్రహంతో ఉన్నారని విశ్వసనీయ సమాచారం.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

రాజాపేట మే 23 ప్రభాతవా

ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అలసత్వం, నిర్లక్ష్యం వహించడంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేసే క్రమంలో తమను ముందస్తు అరెస్టులు చేశారని రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. శనివారం ఉదయం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, రఘునాథపురం సర్పంచి పల్లె సంతోష్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి ఇతర నాయకులను హౌస్ అరెస్ట్ చేసిన సందర్భంగా తిరుమలేష్ మాట్లాడారు. రైతుల ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులు పోసి నెల రోజులు దాటినట్లు ఆయన చెప్పారు. టార్పన్ల అద్దె, అకాల వర్షాలు తోపాటు ధాన్యపు రాశులకు కాపలా లాంటి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని రైతులు మొరపెట్టుకున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సాగునీటి జలాలు ఇంతవరకు 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి రాలేదని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లే ప్రయత్నం చేసే క్రమంలో అరెస్టు చేసినట్లు జలసాధన సమితి కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్ అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్లే ప్రయత్నం చేయగా అక్రమ హౌస్ అరెస్టులు చేయించడం న్యాయం కాదన్నారు. రైతులకు మరిన్ని కష్టాలు, నష్టాలు కలగకముందే వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టాలని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తిరుమలేష్ డిమాండ్ చేశారు.

## 6వ, రోజుకు చేరిన వి.వో. ఏ. ల నిరసన దీక్ష

రాజాపేట మే 23 ప్రభాతవార్త



రాజపేట మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ముందు 6వ, రోజు శనివారం మూడవరోజు ఐకెపి వివో ఏల నిరసన దీక్ష కొనసాగింది. ప్రత్యేకంగా టెంట్ వేసుకొని కార్యాలయం ముందు బైఠాయించి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు వివోఏల గౌరవ వేత నం, ఉద్యోగ భద్రత, పని భారం తగ్గింపు అనే ముఖ్య అంశాలపై నిరసన కార్యక్రమం జరిగింది. వివో ఏ లకు కనీసం వేతనం 20, 000 ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, అర్హులైన వారిని సీసీగా పదోన్నతులు కల్పించాలని, 20 లక్షల రూపాయల ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలని, ట్యాబ్ సౌకర్యం కల్పించి 58 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. వల్లూరి దీవెన మాట్లాడుతూ తమ న్యాయమైన కోరికలను వెంటనే ఆమోదించాలని కోరారు.

## సీఎం రాకకు ముందే ముందస్తు అరెస్టులు

యాదగిరిగుట్ట మే 23 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం లో జరిగే భూమి పూజ కార్యక్ర మానికి సీఎం రేవంత్ రెడ్డి రాకకు ముందే అరెస్టుల పర్వం కొనసాగింది స్థానిక బిజెపి బీఆర్ఎస్ నాయకులను ఎటువంటి ఆందోళనలు చేయకుండా అరెస్టు చేశారు. ఈ సంద ర్భంగా బిజెపి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఎంతోమంది సీఎంలు



యాదగిరిగుట్టకు వచ్చి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను చేశారని ఎప్పుడు ఇటువంటి అరెస్టులు జరగ లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇది పూర్తిగా ప్రజాస్వా మ్యానికి విరుద్ధమైనటువంటి చర్యగా రెండు పార్టీలు పేర్కొన్నాయి.

## .సీనియర్ సిటిజన్ మండల నూతన కమిటీ ఎన్ని క

తుర్కపల్లి, మే 23 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేశం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షునిగా డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి నరసింహారెడ్డి, నక్క శ్రీశైలం, తునికి మహిరెడ్డి, పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా కొమ్మిరి శెట్టి నరసింహులు సంయుక్త కార్యదర్శిగా పలుగుల దశరథ, ప్రచార కార్యదర్శిగా సిద్ధి రామాచారి, కోశాధికారులుగా పోరెడ్డి మహిపాల్ రెడ్డి, ఆకుల బాలరాజు, సభ్యులుగా గొల్ల కేతమ్మ, కోడూరి ఆంజనేయులు, కసిరబోయిన గోపాల్ ,గడిపే ఇస్తారి, దిరావత్ బిచ్చు, ముఖ్య సలహా అధికారిగా పడాల చంద్రం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పిల్లలను కనిపించి ప్రయోజకులుగా ఎదగడానికి సర్వశక్తులు ధారపోసిన తల్లిదండ్రులను జీవిత చరమాంకంలో ఆ పిల్లలు వారిని అవమాన పరుస్తూ, నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారని ఇది అత్యంత బాధాకరమైన విషయం అని అన్నారు. వయోవృద్ధులు తమ పిల్లలనుండే కాకుండా సేవకులు ఇరుగుపొరుగు వారి నుండి వేధింపులకు గురవుతున్నారని అన్నారు. ఆస్తుల కోసం వేధింపులకు గురి చేస్తున్నారని పోషణ చేయకుండా గురి చేస్తున్నారని, వైద్య చికిత్సల ఖర్చు పెట్టకుండా వేధింపులకు గురి చేస్తున్నారని ,ఇతర కారణాల వల్ల వేధింపులు గురి చేస్తున్నారని, ఇట్టి నివారణకు వేధింపులకు గురైన వయోవృద్ధులకు సంఘం అనేక విధాలుగా తోడ్పడుతుందని అన్నారు. కుటుంబ సభ్యులు వయోవృద్ధుల పట్ల శ్రద్ధ తీసుకోవాలని, వారి అవసరాలను తీర్చాలని సమాజంలో వయోవృద్ధుల పట్ల గౌరవం అవగాహన పెంచాలని వేధింపులకు గురి అయిన వయోవృద్ధులకు సహాయం చేయడానికి వారిని రక్షించడానికి చర్యలు తీసుకోవాలని, వయోవృద్ధుల వేధింపులకు వ్యతిరేకంగా చట్టాలను ప్రతిష్టంగా అమలు పరచాలని కోరారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నిబంధనలు, నేర నివారణ చట్టం 1983 ప్రకారం చర్యలు తీసుకోబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాదినేని దశరథ, మండలంలోని వివిధ గ్రామాల సీనియర్ సిటిజన్ సభ్యులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు వేగం చేయండి



రాజాపేట మే 23 ప్రభాతవార్త

రాజాపేట మండలం సింగారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద శనివారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగం పెంచాలని డిమాండ్ చేశారు. నెల రోజుల నుండి కేంద్రాలలో ధాన్యం రాశులు కాంటా వేయకుండా ఉన్నాయని దీంతో రైతుల ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. రైతులకు మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు.

## ఉపాధి కూలీలకు నిమ్మరసం పంపిణీ

రాజాపేట మే 23 ప్రభాతవా

రాజాపేట మండల కేంద్రంలో శనివారం ఉపాధి కూలీలకు 8 వ వార్డు సభ్యులు గుర్రం శ్రవణ్ కుమార్ నిమ్మరసం పంపిణీ చేశారు. ఉపాధి కూలీ పని జరుగుతున్న స్థలానికి వెళ్లి కూలీలతో మాట్లాడి నిమ్మరసం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వరుసగా రెండు రోజులపాటు ఉపాధి కూలీల కు పెరుగన్నం మజ్జిగ ప్యాకెట్లు నిమ్మరసం అందజేయడం పట్ల పలువురు గుర్రం శ్రవణ్ ను అభినందించారు.

## రెండు రాష్ట్రాల ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్

రాజాపేట, మే 23 ప్రభాతవార్త



రాజాపేట కు చెందిన బస్వ శ్రీకాంత్, ప్రముఖ ఆర్థిక సంస్థ కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్సు లో ఏపీ, తెలంగాణ జోన్‌కు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందారు.ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గ్రూప్‌కు చెందిన బస్వ శ్రీకాంత్ తన ప్రతిభ, కృషి, సమర్థ నాయకత్వంతో ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీకాంత్‌కు అభినందనలు తెలిపారు. రాజపేటకు చెందిన సామాన్య కుటుంబీకుడైన బస్వ శ్రీకాంత్ అంచలంచలుగా ఎదుగుతూ ఉన్నత పదవిని వరించడం రాజపేటకే గర్వకారణమని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# 2028లో బహుజన రాజ్యాధికారం తథ్యం

**తమిళనాడు తరహాలో తెలంగాణలో టీఆర్పీ సునామీ. .. వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో టీఆర్పీలో చేరిన 100 మంది యువకులు. .. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై చేరుతున్న యువత.**

**సూర్యాపేట,మే 23 (ప్రభాత వార్త)**

: 2028లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో కూడిన బహుజన రాజ్యాధికారం తెలంగాణలో రావడం తథ్యమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఆర్పీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్పీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కోల కరుణాకర్ ముదిరాజ్, టీఆర్వీఎస్ నాయకులు సాయి ఆధ్వర్యంలో వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో పలువురు యువకులు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడుతూ యువతకు టీఆర్పీ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడా టీఆర్పీ సునామీ రాబోతుందని పేర్కొన్నారు. ఏడు దశాబ్దాలుగా అగ్రవర్ణాల పాలనలో బహుజన వర్గాల జీవితాల్లో మార్పు రాలేదని విమర్శించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో అగ్రకులాలకు ప్రయోజనం కల్పిస్తూ బహుజన వర్గాలకు అన్యాయం



జరుగుతోందన్నారు.పార్టీకి వస్తున్న ఆదరణ చూస్తుంటే యువతలో చైతన్యం పెరుగుతోందని, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున చేరడం హర్షణీయమని అన్నారు. టీఆర్పీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఆర్పీ పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల, ఆత్మకూర్(ఎస్) మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, సోమగాని లింగస్వామి, సూపర్ సైదులు, వల్లాల సైదులు, బోడపట్ల మధుగౌడ్, వట్టే లింగరాజు తదితరులు పాల్గొన్నారు

# బస్సు సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మాచిరెడ్డిపల్లి సర్పంచ్ వడ్డే వెంకన్న**

**నాగారం ప్రభాత వార్త మే 23**

మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి బస్సు సర్వీసును గ్రామ సర్పంచ్ వడ్డే వెంకన్న శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచిరెడ్డిపల్లి గ్రామం నుంచి మండల హెడ్ క్వార్టర్ అయిన నాగారం గానీ ఇటు తిరుమలగిరి గానీ వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అది గమనించిన సర్పంచ్ ఎమ్మెల్యే మందుల సామేలుకు, టిపిసిసి ఉపాధ్యక్షులు రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి విషయం తెలియజేయగానే వెంటనే డిపో మేనేజర్ తో మాట్లాడి మాచిరెడ్డిపల్లికి గ్రామానికి బస్సు వచ్చే విధంగా కృషి చేశారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ బస్సు సర్వీసును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామానికి బస్సు సర్వీస్ ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డె వెంకన్న ఉపసర్పంచ్



నాగమణి వార్డు మెంబర్లు వడ్డే మల్లమ్మ వడ్డే కిరణ్ కుమార్ ఆకుల మల్లేష్ నాతి రాజేశ్వరి వడ్డే నాతి శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డే యాదగిరి పసుపులేటి వెంకటరెడ్డి శీల లింగమల్లు శీల కృష్ణమూర్తి వడ్డే వెంకన్న వడ్డే మహేష్ యాదగిరి బూర్గుల అంజయ్య మాద సోమరాజు నాటి యాకయ్య నాతి జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేయొద్దు

**జాజిరెడ్డిగూడెం, మే 23 (ప్రభాత వార్త):**

గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ సర్పంచుల ఫోరం డిమాండ్ చేసింది. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పలువురు సర్పంచులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు రావాల్సి న నిధులను నిలిపివేయడంతో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా గ్రామాల్లో వినియోగించిన విద్యుత్ బిల్లులను ఇప్పుడు సర్పంచులపై మోపడం అన్యాయమని, పెండింగ్ కరెంట్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.4 వేల ఆసరా పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీలకు రావాల్సి న ఎస్ఎఫ్సీ నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినట్లుగా పెద్ద గ్రామపంచాయతీలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామపంచాయతీలకు రూ.5 లక్షలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ సర్పంచులు ఉన్న గ్రామాలపై కాంగ్రెస్



ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. గ్రామపంచాయతీ సిబ్బంది జీతాలను టీఎస్‌బీపాస్ ద్వారా ప్రతి నెలా చెల్లించాలని, సర్పంచుల గౌరవ వేతనాలను కూడా క్రమం తప్పకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు వల్లపు గంగయ్య, కర్నాటి వెంకన్న, మేడి వీరస్వామి, బానోతు సైదులు, అంకిరెడ్డి వీరాంజనేయులు, నున్న యాదగిరి, కలకోట్ల శైలేందర్, నాయకులు బొడ్డు సోమరాజు, కేలోతు హరిలాల్ నాయక్ పాల్గొన్నారు

# బొల్లంపల్లిలో"అందమైన ఓ చిన్నదాన" సాంగ్ షూటింగ్ ప్రారంభం

**జాజిరెడ్డిగూడెం, మే 23 (ప్రభాత వార్త):**

అర్వపల్లి మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన సింగర్ అనిల్ యాదవ్ స్వరకల్పనలో రూపొందుతున్న "అందమైన ఓ చిన్నదాన" పాట షూటింగ్‌ను శనివారం బొల్లంపల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగర్ అనిల్ మాట్లాడుతూ ఈ పాట అందరి గుండెలను హత్తుకునేలా, ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నామని, తప్పకుండా అందరి ఆదరణ పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పాటలో "ఉద్యమకెరటలు" సినిమా హీరో చందు రాగం హీరోగా నటిస్తుండగా, రుచిత హీరోయిన్‌గా నటిస్తున్నారు. యశ్వంత్ మాచర్ల దర్శకత్వం వహిస్తున్న ఈ పాటకు పవన్, చరణ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్యక్రమంలో జబర్దస్త్ నటుడు నాని నవీన్, నటీనటులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి. మే 23. ప్రభాతవా ర్తమండల కేంద్రంలో**

తెలంగాణరాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.మెయిన్ రోడ్డుపై బాణాసంచాలు కాల్చి కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ యువ నాయకుడు దొనకొండ విష్ణువర్ధన్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు బట్టర్ మిల్క్.పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాచేపల్లి సతీష్, పూసపెల్లి దీపక్, చెర్వీరాల రాములు, బొబ్బిలి లింగరాజు, నకిరేకంటి అయోధ్య, కాసర్ల చంద్రు, కాసర్ల రాములు, కంచం సంతోష్, వర్దెల్లి రాము, పేర్ల నరేష్, వర్దెల్లి గణేష్, పచ్చిపాల వినయ్, నవీన్ లోకేష్, రమేష్, మధుసూదన్, నవీన్, చందు, అరవింద్, బబ్లు, నితిన్, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన, క్రీడా వారోత్సవాల్లో ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ



**సూర్యాపేట, మే 23, ప్రభాతవార్త:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మే 1 నుంచి 12 వరకు వివిధ జిల్లాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహించినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి బి. వెంకట్ రెడ్డి తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించిన ఉద్యోగ మేళా మే 2న నల్లగొండలో నిర్వహించగా, ఇందులో సూర్యాపేట జిల్లాకు చెందిన 89 మంది యువత వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందినట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన వారికి శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉద్యోగాలు పొందిన యువతను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అలాగే ముఖ్యమంత్రి కప్2025 చెస్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో పతకం సాధించిన ఓరుగంటి అనంత లక్ష్మిని సన్మానించి రూ.5 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన, క్రీడల శాఖ అధికారులు, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎంపీటీసీ అశోక్

**రామన్నపేట, మే 23 ప్రభాతవార్త**



పట్టణ కేంద్రంలోని 7వార్డుకు చెందిన కక్కునూరి ఆంతమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందడంతో కాంగ్రెస్,సిపిఐ నాయకులు పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ ఉపసర్పంచ్ మోటే రమేష్, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, ఎండి అక్రమ్, 7 వార్డు మెంబర్ ఉట్కూరి భారతమ్మ భగవంతం, ఉట్కూరి శీను, మీర్జా ఇనాయత్ బిగ్, జవ్వాజి శ్రీకాంత్, పట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రిలో సీఎం పర్యటన హైడ్రామా..!

**హెలిపాడ్ గందరగోళంతో అధికార యంత్రాంగం పరుగులు కొండ కింద వేచిచూసిన అధికారులు.. టెంపుల్ సిటీపై దిగిన సీఎం హెలికాప్టర్**

**యాదాద్రి, జిల్లా బ్యూరో ప్రభాతవార్త:**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న సమన్వయ లోపం జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి పర్యటన కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినప్పటికీ, హెలిపాడ్ విషయంలో స్పష్టమైన సమాచారం అధికారులకు అందకపోవడంతో యాదాద్రిలో కొంతసేపు హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ఎక్కడ దిగుతుందనే విషయంలో చివరి నిమిషంలో ఏర్పడిన గందరగోళం అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. ముందస్తు ఏర్పాట్లు భారీగా.. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం రెండు రోజుల ముందుగానే విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. కొండ కింద ఉన్న హెలిపాడ్ వద్ద భద్రతా తనిఖీలు నిర్వహించి, సీఎం కాన్వాయ్ కోసం ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణలో వందలాది మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవస్థానం అధికారులు, రెవెన్యూ, పోలీసు, ఆర్టీసీ, విద్యుత్, వైద్య శాఖల అధికారులు అప్రమత్తంగా విధుల్లో నిమగ్నమయ్యారు. సీఎం రాక సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికార పార్టీ నాయకులు కూడా కొండ కింద హెలిపాడ్ వద్దకు చేరుకుని స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం సీఎం హెలికాప్టర్ అక్కడ దిగుతుందని అందరికీ సమాచారం అందడంతో అన్ని ఏర్పాట్లు అదే కేంద్రంగా జరిగాయి

### ఒక్కసారిగా మారిన పరిస్థితి..

అయితే నిర్ణీత సమయానికి యాదాద్రికి చేరుకున్న సీఎం హెలికాప్టర్ కొండ కింద కాకుండా టెంపుల్ సిటీపై ఉన్న హెలిపాడ్ వైపు మళ్లింది. కొద్ది సేపటికే అక్కడ ల్యాండ్ కావడంతో అధికారులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. సీఎం హెలికాప్టర్ దిశ మారిందనే సమాచారం మొదట భద్రతా సిబ్బందికి కూడా స్పష్టంగా అందలేదని తెలిసింది. హెలికాప్టర్ పైభాగంలో దిగిందన్న విషయం తెలిసిన వెంటనే కొండ కింద ఉన్న అధికారులు పరస్పరం ఫోన్లు చేసుకుంటూ అసలు పరిస్థితిని తెలుసుకునే ప్రయత్నం చేశారు. కొంతసేపు సీఎం ఎక్కడ దిగారు..?అన్న సందిగ్ధ పరిస్థితి నెలకొంది. కొందరు అధికారులు హెలికాప్టర్ తిరిగి కిందకు వస్తుందని భావించగా, మరికొందరు పైభాగానికి వెళ్లేందుకు హుటాహుటిన ఏర్పాట్లు చేసినట్లు సమాచారం

### హెలికాప్టర్‌లోనే సీఎం వేచి..

టెంపుల్ సిటీ హెలిపాడ్ వద్ద సీఎంకు స్వాగతం పలికేందుకు ఎవరూ సిద్ధంగా లేకపోవడం పరిస్థితిని మరింత ఇబ్బందికరంగా మార్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన వెంట వచ్చిన మంత్రులు, ఉన్నతాధికారులు దాదాపు పది నిమిషాలకు పైగా హెలికాప్టర్‌లోనే వేచి ఉండాల్సి వచ్చినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న వెంటనే అధికారులు టెంపుల్ సిటీ వైపు పరుగులు తీశారు. కొండ కింద ఉన్న కాన్వాయ్ వాహనాలు, భద్రతా బలగాలు వేగంగా పైభాగానికి చేరుకున్నాయి. తర్వాత సీఎంకు అధికారిక స్వాగతం పలికి ఆలయ కార్యక్రమాలను ప్రారంభించారు.

### భక్తుల్లో ఆసక్తి.. అధికారుల్లో టెన్షన్..

హెలికాప్టర్ దిగిన తరువాత కూడా సీఎం బయటకు రాకపోవడంతో టెంపుల్ సిటీ పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు, స్థానికుల్లో ఆసక్తి నెలకొంది. కొంతసేపు హెలిపాడ్ ప్రాంతంలో ఎలాంటి కదలికలు కనిపించకపోవడంతో ఏమైందన్న చర్చ సాగింది. తర్వాత ఒక్కసారిగా అధికారులు, పోలీసులు పరుగులు తీస్తూ పైకి చేరుకోవడంతో అక్కడ హైటెన్షన్ వాతావరణం కనిపించింది. ఇది ఇలా ఉండగాసీఎం వంటి వీవీఐపీ పర్యటనల్లో ప్రతి క్షణం ముందస్తు ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తారు. హెలిపాడ్, రూట్ మ్యాప్, భద్రత, స్వాగత బృందం, కాన్వాయ్ కదలికలు అన్నీ కచ్చితమైన సమన్వయంతో అమలు కావాలి. అలాంటి సమయంలో హెలిపాడ్ మార్పుపై జిల్లా అధికారులకు సమయానికి సమాచారం అందకపోవడం ప్రోటోకాల్ వ్యవస్థలో లోపాలను బహిర్గతం చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### రాజకీయ వర్గాల్లో చర్చ..

ఈ ఘటన రాజకీయ వర్గాల్లో కూడా చర్చకు దారితీసింది. ముఖ్యమంత్రి పర్యటనలోనే ఇలాంటి సమన్వయ లోపం బయటపడటం జిల్లా యంత్రాంగ ప్రతిష్టను దెబ్బతీసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత శాఖల అధికారుల మధ్య సరైన కమ్యూనికేషన్ లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### అంతర్గత సమీక్షకు అవకాశం

..ఈ ఘటనపై ఉన్నతస్థాయిలో అంతర్గత సమీక్ష జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. భవిష్యత్తులో వీవీఐపీ పర్యటనల సందర్భంగా ఇలాంటి గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది.




# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**చీకటి మామిడిలో విషాదం**

**బొమ్మలరామారం, మే 23 (ప్రభాతవార్త):**

బొమ్మలరామారం మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన బూడిద నవీన్ గౌడ్ (35) శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రంగాపూర్ చెక్‌పోస్ట్ సమీపంలో సాంకేతిక కారణాలతో నిలిచివున్న టిప్పర్ లారీని ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నవీన్ గౌడ్ కీసరలోని జయభేరి మోటార్స్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి విధులు ముగించుకుని సేల్స్ సిబ్బందితో సమావేశం అనంతరం యమహా బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో రంగాపూర్ చౌరస్తా వద్ద సాంకేతిక లోపంతో నిలిచివున్న టిప్పర్ లారీ ని ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. నవీన్ గౌడ్ గతంలో కుషాయిగూడలోని వరుణ్ మోటార్స్‌లో సేల్స్ మన్‌గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించాడు. తక్కువ కాలంలోనే తన ప్రతిభతో టీం లీడర్‌గా ఎదిగి, అనంతరం మేనేజర్ హోదాకు చేరుకున్నాడు. బొమ్మలరామారం, తుర్కపల్లి, కీసర నుంచి ఈసీఐఎల్ వరకు అనేకమంది కస్టమర్లకు సుపరిచితుడిగా మారాడు. మారుతీ కార్ల విక్రయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయనను చాలామంది మారుతీ నవీన్ గా పిలిచేవారు. తన వినయపూర్వక వ్యవహారశైలి, కస్టమర్లతో అనుబంధం కారణంగా వందలాది మంది అభిమానులను సంపాదించుకున్న నవీన్ మృతి వార్త తెలిసి ప్రాంత ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన అంత్యక్రియలకు భారీ సంఖ్యలో కస్టమర్లు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హాజరై నివాళులర్పించారు. మృతుడికి భార్యతో పాటు తొమ్మిది నెలల చిన్న కుమారుడు ఉన్నాడు. కుటుంబ సభ్యుల రోదనలు అక్కడున్న వారిని కలచివేశాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి

# మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిపై బైండ్ ఓవర్ కేసు.

**. ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాలు**

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 23**

మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో జరుగుతున్న అక్రమ అవుట్ సోర్సింగ్ నియామకాలపై ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అంటూ విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. అక్రమాలకు పాల్పడకపోతే విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది పోయి, పోలీసు కేసులతో ఉద్యమాలను అణచివేయాలని



ప్రయత్నించడం వీసీ, రిజిస్ట్రార్ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించాయి. యూనివర్సిటీలో రోస్టర్ నిబంధనలు, పారదర్శకత లేకుండా నియామకాలు చేపడుతున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్న సమయంలో వాటిపై స్పష్టత ఇవ్వకుండా విద్యార్థి నాయకులను టార్గెట్ చేయడం దారుణమని పేర్కొన్నాయి. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తును నాశనం చేసే విధంగా అక్రమ నియామకాలు జరుగుతున్నాయని ఆరోపించాయి. యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలను బయటపెడుతున్న నాయకులపై ఒత్తిడి తెచ్చి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే విద్యార్థి సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించాయి. ఎండాకాల సెలవులు ముగిసిన వెంటనే అక్రమ నియామకాలపై విద్యార్థి ఉద్యమాలు మరింత ఉధృతం అవుతాయనే భయంతోనే పోలీసు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించాయి. ఈ నేపథ్యంలో ఈరోజు యూనివర్సిటీ విద్యార్థి సంఘం బి ఆర్ ఎస్ వి నాయకుడు వాడపల్లి నవీన్‌ను నార్కెట్‌పల్లి పోలీసులు ఎమ్మార్వో ముందు బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదని, అక్రమాలను ప్రశ్నించే ప్రతి విద్యార్థి గొంతును అణచివేయాలని చూస్తున్న వీసీ, రిజిస్ట్రార్ తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు.

# ఫస్ట్ రెస్పాండర్స్ గా సమాజాన్ని రక్షించాలి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 23**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, నల్లగొండలో జరుగుతున్న "యువ ఆపద మిత్ర – ఎన్‌సీసీ కేడెట్ల విపత్తు నిర్వహణ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం" నాలుగో రోజు విజయవంతంగా కొనసాగింది. ఈ శిక్షణ శ్రేణిలో భాగంగా నేడు ఎన్‌సీసీ కేడెట్లకు విపత్తు సమయంలో అనుసరించాల్సిన పరిశోధన (రీసెర్చ్ ) మరియు రక్షణ (రెస్క్యూ ) సాంకేతికతలపై సమగ్ర మార్గదర్శకత్వం కల్పించబడింది. నల్లగొండ జిల్లా అగ్నిమాపక శాఖ ఫైర్ ఆఫీసర్ శ్రీ సాయి దీపక్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఈ సెషన్‌కు వక్తగా హాజరయ్యారు. విపత్తు సంభవించిన ప్రాంతంలో చిక్కుకుపోయిన లేదా కనపడని బాధితులను గుర్తించటమే పరిశోధన (రీసెర్చ్ ), వారికి తక్షణ ప్రాథమిక చికిత్స అందించి, సురక్షిత ప్రాంతాలకు తరలించడం రక్షణ (రెస్క్యూ ) అని, ఇవి విపత్తు నిర్వహణలో అత్యంత కీలక దశలని ఆయన వివరించారు. విపత్తు నిర్వహణ అంటే అపాత్కాలంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించడానికి అవసరమైన వనరులు, బాధ్యతలు, చర్యలను సమన్వయంతో నిర్వహించే ప్రక్రియ అని, అందులో శోధన–రక్షణ బృందాల పాత్ర అత్యంత కీలకమైందని ఆయన చెప్పారు. ప్రమాద స్థల సమీక్ష, బాధితుల ప్రాధాన్య క్రమ నిర్ధారణ, సురక్షిత మార్గాల ఎంపిక, సమయోచిత నిర్ణయాలు లేకుండా సమర్థవంతమైన రక్షణ సాధ్యం కాదని కేడెట్లకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు, భూకంపం, భవన కూలిపోవడం, వరదల వంటి విపత్తు సందర్భాల్లో ఎన్‌సీసీ కేడెట్లు ఎలా ప్రత్యక్షంగా స్పందించాలి, ప్రజలకు మొట్టమొదటి స్థాయి రక్షణ సేవలు ఎలా అందించాలి అనే అంశాలపై సిద్ధాంతపరమైన బోధనతో పాటు ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. గాయపడిన వారిని లేపడం, మోసుకెళ్లడం, సరైన విధంగా తరలించడం వంటి "లిఫ్టింగ్ అండ్ మూవింగ్" పద్ధతులపై కూడా విడమర్చి చూపిస్తూ ప్రదర్శనలు ఇచ్చారు. వీల్‌చేర్, స్ట్రెచర్, ఇంప్రొవైజ్డ్ స్ట్రెచర్ (చీర, కర్రల సహాయంతో), రెండు/నాలుగు మంది బృందంగా బాధితులను మోసుకెళ్లే పద్ధతులు, వెన్నెముక గాయాలు, తల గాయాల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి కేడెట్లకు చెప్పి, ఒక్కో పద్ధతిని స్వయంగా ప్రయత్నించేలా చేయడం ఈరోజు శిక్షణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిద్ధాంతం – డెమో – ప్రాక్టికల్ మూడు స్థాయిల్లో నేటి శిక్షణ కొనసాగి, ప్రతి కేడెట్‌కు తాను నేర్చుకున్న పద్ధతులను మళ్లీ మళ్లీ సాధన చేసే అవకాశం కల్పించబడింది. విపత్తుల సమయంలో మొదటగా సంఘటనా స్థలానికి చేరేవారు స్థానిక యువత, ఎన్‌సీసీ కేడెట్లు, కమ్యూనిటీ వాలంటీర్లే కాబట్టి, వీరిని శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రాణ నష్టం గణనీయంగా తగ్గించవచ్చని ఫైర్ ఆఫీసర్ శ్రీ సాయి దీపక్ అన్నారు. యువ ఆపద మిత్ర కేడెట్లు భవిష్యత్తులో గ్రామ, మండల, పట్టణ స్థాయిలలో తొలి స్పందన బృందాలుగా (ఫస్ట్ రెస్పాండర్స్ ) సేవలందించి, ఎస్డిఎంఏ, డిడిఎంఏ మరియు ఇతర విభాగాలకు బలమైన సహకారంగా నిలుస్తారని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 31వ బెటాలియన్ అధికారులు, విశ్వవిద్యాలయ ఎన్‌సీసీ అధికారులు, విపత్తు నిర్వహణ శిక్షకులు పాల్గొన్నారు



# యాదాద్రి లక్ష్మీనారసింహుడికి సీఎం రేవంత్ రెడ్డి పూజలు

సుమారు 25 నిమిషాలు కొండపైన గడిపిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు

యాదగిరిగుట్ట మే 23, (ప్రభాత వార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకై విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు స్వామి అమ్మవారలను దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ ప్రధాన అర్చకులు తలపాగా కట్టి పూర్ణకుంభ స్వాగతం తో ఆలయంలోనికి స్వాగతించారు. కొండపైకి



చేరుకున్న ఆయన ప్రోటోకాల్ కార్యాలయం ప్రక్కన గల లిఫ్టు సహాయంతో ఆలయంలోనికి చేరుకున్నారు. ముందుగా ఆయన ధ్వజ స్తంభం వద్దగల బలిపీఠానికి ఆయన నమస్కరించుకొని లోనికి వెళ్లారు. అనంతరం ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు గర్భాలయంలోని లక్ష్మీనరసింహస్వామికి వేరువేరుగా స్వర్ణ పుష్పార్చనతో అర్చన నిర్వహించారు. అనంతరం ఆయనకు ఇతర మంత్రులకు ఆలయ అర్చకులు వేద పండితులు కలిసి చతుర్వేద ఆశీర్వచన మంత్రాలతో ఘనంగా ఆశీర్వచనం గావించారు ఆయన రాక కోసం ఆలయాన్ని వివిధ రకాల పుష్ప మాలికాలతో శోభాయమానంగా అలంకారం చేశారు ఆలయం మొత్తం రెడ్ కార్పెట్ ను పరిచారు. ఆలయంలో కొద్ది మంది మాత్రమే అర్చకులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆశీర్వచనం అనంతరం సీఎం రేవంత్ రెడ్డికి అమ్మవారి విగ్రహాన్ని ఈవో భవాని శంకర్ బహూకరించారు. అనంతరం ఆలయం వెలుపలికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఆలయానికి చుట్టూ ఉన్న శిల్పకళను చూసి ఆలయ విశిష్టతలను శిల్పాలను చూసి ముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి కమిషనర్ హనుమంతరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆలయ ప్రధాన అర్చకులు తాండూర్ వెంకటాచార్యులు సురేంద్రాచార్యులు, దేవస్థానం చైర్మన్ నరసింహమూర్తి, దేవస్థానం అధికారులు సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నా

# ధాన్యం కొనుగోళ్లల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ప్లాప్

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

గుండాల మే 23, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. గుండాల మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థలో సమన్వయం లేకపోవడం, కొనుగోలు ఆలస్యం, తేమ శాతం పేరుతో తిరస్కరణలు, మిల్లర్ల ఒత్తిడులు వంటి కారణాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడే లేకపోవడంతో వరి కుప్పల వద్ద అన్నదాతలు ఆరుగోసలు పడుతున్నారన్నా రు. రైతు భరోసా నిధుల విడుదలలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల విశ్వాసాన్ని కోల్పోతుందని విమర్శించారు. రైతు భరోసా నిధులను ఎగనామం పెట్టిన కాంగ్రెస్‌కు రైతులు తగిన సమయంలో గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. మిల్లర్ల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇదే పరిస్థితి కొనసాగితే ప్రత్యక్ష ఆందోళన చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం అనేక మంది రైతులు ధాన్యాన్ని నిల్వ చేయలేక, మధ్య దళారులకు తక్కువ ధరలకు విక్రయించాల్సి న పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ఈ పర్యటనలో మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, నాయకులు మద్దుల బాల్ రెడ్డి, బబ్బూరి సుధాకర్, మాదరబోయిన రాంమల్లు, గడ్డమీద మహోదయ, ఆలంశెట్టి మహేష్, అట్లా నర్సిరెడ్డి, నాగెల్లి రమేష్, కొమ్మగల్ల దయాకర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరించిన మేడి నరేష్

నకిరేకల్, ప్రభాతవార్త, మే 23

తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు శనివారం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి నరేష్ ఆధ్వర్యంలో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతుల సంక్షేమం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే పార్టీ లక్ష్యమని అన్నారు. గ్రామ గ్రామాన ఉన్న సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టి విజయాన్ని సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తెలంగాణ మాధవక్క, చిరుమర్తి ఉపేందర్, చిరుమర్తి ప్రవీణ్, ప్రేమ్, జిల్లా గిరి, అల్లి అనిల్, అల్లి గణేష్, అభిలాష్, శివకుమార్, చక్రవర్తి, సాయి, కృష్ణ, సునీత, అనిత, కల్పన, సుశీల, నాగార్జున, వెంకట్, గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

వలిగొండ మే 23 ప్రభాతవార్త :

రైతులు పండించిన ప్రతి గింజను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందని, రైతులు ఆందోళన చెందవద్దని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. శనివారం మండలంలోని రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసి రైస్ మిల్ యజమానులతో, అధికారులతో మాట్లాడుతూ రైస్ మిల్ యజమానులు వచ్చిన ప్రతి లారీని వెంట వెంటనే దిగుమతి చేసుకోవాలని రైతులకు ఇబ్బంది కలిగించవద్దని అన్నారు. మీకు ఉన్న ఇబ్బందులను రైతుల మీద చూపవద్దని మీరు తప్పక ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాల్సి ఉంటుందని, మీకున్న సమస్యలను సాకుగా చూపి రైతులకు తాళ్లూరుపేనా మాచర్ల రూపేనా నష్టం కలిగిస్తే చర్యలు తప్పవని యజమానులను హెచ్చరించారు. అధికారులు ధాన్యం కొనుగోళ్లపై దృష్టి సారించి లారీల కొరత, అమాలీల కొరత లేకుండా చూడాలని, వారం పది రోజుల్లో మండలంలో ప్రతి గింజ కాంట జరిగే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు కూడా ధాన్యం కొనుగోళ్లపై దృష్టి సారించి రైతుల పక్షాన మిల్లర్లను అధికారులను కలిసి ధాన్యం కొనుగోలు వేగవంతం అయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రాణి, డిటి బాలమణి, తాసిల్దార్ దశరథ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరం రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు బత్తిని లింగయ్య, గరిసె రవి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్స్‌లో పోచంపల్లి ప్రదర్శనకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:

తెలంగాణ చేనేత కళకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన పోచంపల్లి హస్తకళల వైభవాన్ని మరింత విస్తృతంగా ప్రజలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో హైదరాబాద్‌లో నిర్వహించనున్న పోచంపల్లి ప్రత్యేక ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ ప్రాంగణంలో జూన్ 5, 6, 7 తేదీల్లో నిర్వహించనున్న పోచంపల్లి ప్రదర్శనకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కలెక్టర్ అనురాగ్ జయంతి అందజేశారు. ఈ సందర్భంగా పోచంపల్లి దారంతో సంప్రదాయ పద్ధతిలో చేతితో నేయబడిన చేనేత వస్త్రాలు, తెలంగాణ హస్తకళా సంపద, గ్రామీణ కళాకారుల ప్రతిభను ప్రతిబింబించే ఉత్పత్తుల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. దేశ విదేశాల్లో ప్రత్యేక ఆదరణ పొందిన పోచంపల్లి ఇకత్ కళకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఈ ప్రదర్శనను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. చీరలు, దుపట్టాలు, డిజైనర్ ఫ్యాబ్రిక్స్, చేతివృత్తి ఉత్పత్తులు, సంప్రదాయ కళాఖండాలు ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చేనేత కళాకారుల నైపుణ్యాన్ని ఒకే వేదికపై ప్రదర్శించే ఈ ఎగ్జిబిషన్ ద్వారా కళాకారులకు మార్కెట్ అవకాశాలు పెరగడంతో పాటు చేనేత రంగానికి ప్రోత్సాహం లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. పోచంపల్లి చేనేతకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న గుర్తింపును మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు

### ముఖ్యమంత్రిని కలిసిన ఎడ్ల వెంకట్ రెడ్డి ప్రాజెక్టు నిర్వాసితులకు134 కోట్లు కేటాయించి ఆదుకోవాలని వినతి

భువనగిరి రూరల్ మే 23 ప్రభాతవార్త



యాదాద్రి పర్యటనలో భాగంగా శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా బి ఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు మర్యాదపూర్వకంగా కలిసి బస్వాపురం ప్రాజెక్టులో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు 134 కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసితులకు త్వరలో నష్టపరిహారం విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తెలిపారు

# రైతులకు అవగాహన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారి ఆధ్వర్యంలో కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామ రైతువేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. సౌజన్య మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, యూరియా వాడకాన్ని తగ్గించడం, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ పద్ధతులు పాటించడం, మార్కెట్ లో ఎక్కువ అమ్ముకానికి ఉన్న వరి రకాలు పండించడంపైన అవగాహన కల్పించారు. రైతులు జేజీఎల్1798, కె యన్ యం 1638, బి పి టి 5204, తెలంగాణ సోనా, హెచ్ యం టి, డబ్లుజిల్ 962, డబ్లు జి యల్44 వంటి గిరాకి ఉన్న వరి రకాలను పండించాలని తెలిపారు. వరిలో పంట అవశేషాలను తగులబెట్టకుండా కలియదున్నాలని సూచించారు.



అభ్యుదయ రైతులు యం.జనార్దన్, ఎస్. నర్సా రెడ్డి మాట్లాడుతూ రైతులకు అవరాల సాగు, కోతులు అడవివందులను నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఏఈ వో ఎ. రాఘవేంద్ర మాట్లాడుతూ పంట మార్పిడి పై అవగాహన కల్పించారు. సర్పంచ్ బి. భూమేష్ మాట్లాడుతూ రైతులు సేంద్రియ పద్ధతులలో కొంత భాగాన్ని పండించాలని తెలిపారు. ఈ

## ప్రముఖ ఫార్మా కంపెనీ కి ఎంపికైన విద్యార్థినులు

**చొప్పదండి,ప్రభాతవార్త:**




హైదరాబాద్ లోని ఎస్ కె ఎస్ ట్రీ ఫార్మా జాబ్ హబ్ లో హెటిరో కంపెనీ వారు నిర్వహించిన జాబ్ మేళాలో చొప్పదండి పట్టణంకి చెందిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ధరవేణి దీపిక, గుండేటి ఇందు ఎంపిక అయినట్లు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్లు అనిల్ కుమార్ వెంగళ హరిప్రసాద్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కోరిన. మున్సిపల్ చైర్ పర్సన్.



**ఆలేరు, మే 23 (ప్రభాతవార్త):**

ఆలేరు మున్సి పాలిటీ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్ యాదగిరిగుట్ట పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. చైర్పర్సన్ విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, ఆలేరు మున్సి పాలిటీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. అలాగే ప్రత్యేక నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చైర్పర్సన్ వెల్లడించారు.

## తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర పరిశీలకుడిగా మణిపాల్ రెడ్డి



**ఆలేరు, మే 23 ప్రభాతవార్త :**

తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర పరిశీలకుడిగా, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా కందడి మణిపాల్ రెడ్డిని నియమించినట్లు పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా తనకు ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మకు మణిపాల్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రక్షణ సేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజలకు చేరువ చేయడమే తన లక్ష్యమని వెల్లడించారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మణిపాల్ రెడ్డి, ప్రజా సేవే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నల్లబెల్లి, మే 23, ప్రభాతవార్త**



మండలంలోని ముచ్చింపుల తండా గ్రామానికి చెందిన మచ్చిక రాజన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి స్థానిక సర్పంచ్ మచ్చిక రవి ఆధ్వర్యంలో విద్యా కమిటీ మాజీ చైర్మన్ భూక్య శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు 50 కేజీల బియ్యంతో పాటు 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్‌లో విజ్‌డమ్ విద్యార్థుల ప్రతిభ

**నర్సంపేట, మే 23, ప్రభాతవార్త**



పాలిసెట్ 2026 ప్రవేశ పరీక్షల్లో విజ్‌డమ్ హైస్కూల్‌కు చెందిన షేక్ ఫర్మాన్‌షా రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకును సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ జావెద్ తెలిపారు. ఈ విద్యార్థి 120 మార్కులకు గాను 119 మార్కులు సాధించినట్లు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఫర్మాన్‌షా మాట్లాడుతూ కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో రాణించి భవిష్యత్తులో ఐఏఎస్ కావడం తన లక్ష్యమని తెలిపారు. తన విజయానికి నిరంతరం కృషి చేసిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ప్రోత్సహించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. షేక్ అర్మాన్ షా స్టేట్ 48వ ర్యాంకు, గౌతమ్ స్టేట్ 350 వ ర్యాంకు సాధించగా, 2000 ర్యాంకు లోపు 12 మంది విద్యార్థులు సాధించినట్లు డైరెక్టర్ జావెద్ తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, అకాడమిక్ అడ్వైజర్ నాజియ ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, హై స్కూల్ ఇన్చార్జి హారిక, వీరభద్రయ్య, రాము, ఇలియాస్, శివరాజ్, సతీష్ కుమార్, రఘుపతి రెడ్డి, బి రవీందర్, వెంకటేశ్వర్లు, నవీన్, ఎల్ రవీందర్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## మృతుడి కుటుంబానికిఆర్థిక సహాయం



**ఖానాపురం, మే 23, ప్రభావార్త**

ధర్మరావుపేట గ్రామంలో కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన పిసరి రంజిత్ కుటుంబానికి గ్రామస్తులు నిలిచారు. గ్రామ ప్రజలు రూ.42 వేలు, గ్రామంలోని నేతాజీ యువజన సంఘం బాధ్యులు రూ. 20వేలు, పదవ తరగతి మిత్రులు రూ.20 వేలు మొత్తం 82 వేల రూపాయలను రంజిత్ కుమార్తె అయిన హయాంషీ పేరుమీద పోస్ట్ ఆఫీస్‌లో సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఈ డబ్బులను డిపాజిట్ చేసి బాండ్ పేపర్లను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సంఘం బాధ్యులు కుస కుమారస్వామి, గాజె కుమారస్వామి, ఇంతల సోమన్న వార్డు సభ్యులు కొనుకటి మోహన్ గ్రామస్తులు వల్లే శ్రీనివాస్, ముదురు కుమారస్వామి, కోడిమాల సురేష్,ముదురు రాంబాబు,భానోత్ అనిల్,తండా రమేష్, విలేజ్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి తోట రవి, పంచాయతీ కార్యదర్శి అనిత పాల్గొన్నారు.

## 25న ఎస్ సి వర్గ ప్రజల సబ్సిడీ లబ్ధిదారుల ఎంపిక

**చొప్పదండి,ప్రభాతవార్త:**

పురపాలక సంఘం చొప్పదండి ఎస్ సి సామాజిక వర్గ ప్రజల ఆర్థికాభివృద్ధి లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్సిడీ లోన్లలో భాగంగా ఈ నెల 25న సోమవారం రోజున మధ్యాహ్నం 2గంటలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారికి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు. కావున దరఖాస్తు చేయకున్న వారు ఇట్టి ఎంపిక ప్రక్రియ ఇంటర్వ్యూలకు కార్యాలయంలో సమర్పించిన సెట్ మరియు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, కులం, ఆదాయం, డ్రైవింగ్ లైసెన్సు, బ్యాంకు మొదలగు ఒరిజినల్ సర్టిఫికెట్ల సెట్ తో హాజరుకాగలరని కమిషనర్ కోరారు.

## లంబాడి పల్లి లో యువకుడు ఆత్మహత్య

**మల్యాల /ప్రభాతవార్త**



మల్యాల మండలం లంబాడి పెల్లి గ్రామంలో గంధం అఖిలేష్ ( 23) ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు శనివారం మృతుని తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు చేసినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. కూలి పని నిమిత్తం ముంబాయి వెళ్లిన అఖిలేష్ వారం రోజుల క్రితం ఇంటికి వచ్చాడని , శనివారం ఉదయం 7 గంటలకు చూసేసరికి ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నట్లు, గతంలో ఎవరో అమ్మాయిని ప్రేమించాడని వారి మధ్య ఏమన్నా మనస్పర్థలు వచ్చి ఉంటాయని, మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకో వచ్చునని మృతుని తండ్రి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## డిగ్రీ కళాశాలకు 29 పోస్టులు మంజూరు

**గంగాధర,ప్రభాత వార్త :**



మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తెలంగాణ ప్రభుత్వం భారీగా ఉద్యోగ పోస్టులను మంజూరు చేసిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. కళాశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మొత్తం 29 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మంజూరైన పోస్టుల రెగ్యులర్ టీచింగ్ పోస్టులు: 20 (అధ్యాపక పోస్టులు) నాన్‌టీచింగ్ పోస్టులు: 6 (కార్యాలయ సిబ్బంది) అవుట్‌సోర్సింగ్ పోస్టులు: 3 (సహాయక సిబ్బంది) గంగాధర పరిసర ప్రాంతాల గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుతుందని నియోజకవర్గ విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ పోస్టులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వడదెబ్బకు రైతు మృతి.

**మంగపేట మే23, ప్రభాతవార్త.**

మండలంలోని రామచంద్రుని పేటకు చెందిన ఊటుకూరి సోమిరెడ్డి(78) అనే రైతు శుక్రవారం వడదెబ్బకు పూరెడుపల్లి ఊర చెరువులో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం ఉదయం కొంత మంది గ్రామస్తులు చెరువుకు వెళ్లగా చెరువులో పడుకుని ఉన్నట్లుగా ఉన్న వ్యక్తిని గమనించి అక్కడికి వెళ్లి చూడగా అతను మృతి చెందినట్లుగా గుర్తించినట్లు తెలిపారు.